RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



హైదరాబాద్ 03 జూలై 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:30

# గోషామహల్ లో

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ

**క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు**

**తుది దశలో స్థలాల సేకరణ**

**దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

**19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల వరకునిర్మాణం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**









**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ , తెలంగాణా ప్రభుత్వ ఫిషరీస్ మీటీ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్,గోషామహల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఎం.సునీతారావ్,తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రతి పేద కుటుంబానికి ఇల్లు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు.

ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు.

ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.





పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు.

పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ

**ఈసందర్భంగా గోషామహల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఎం.సునీతారావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలనలో ప్రజాప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూంల పట్టాల పంపిణీ చేపట్టింది.ఇందిరమ్మ ఇళ్ళకు దరాఖాస్తు చేసుకున్న అర్హత ఉన్న పేదలందరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదేనని గోషామహల్ ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గోషామహల్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.**



రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ రోజు మధ్యాహ్నాం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం

వార్తా 3 లో





**మంత్రి జూపల్లి కోసం తెలంగాణ భవన్ లో కుర్చీ వేసి వేచి చూసినా, శాలువాతో సిద్ధంగా ఉన్నా ఆయన రాలేదు.**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





గన్ పార్క్ వద్ద చర్చకు రావడానికి కూడా నేను సిద్ధం.
మేము అక్కడికి వెళ్దామని బయల్దేరితే పోలీసులను పెట్టి అరెస్టు చేస్తున్నారు..
ఇక్కడ వేచి ఉంటే వాళ్ళు తోక ముడిచింద్రు.
కాంగ్రెస్ మంత్రులు అక్కడ కూర్చుని తొడలు కొడితే ప్రయోజనం ఏంటి ?

# బిఆర్ఎస్ గూండాగిరికి భయపడేది లేదు

**మీ ప్రవర్తన ఇలాగే ఉంటే భవిష్యత్తులో ప్రతిపక్ష హోదా కూడా గల్లంతు**

**చర్చలకు మంత్రులు వస్తే పారిపోయింది వారే**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్:- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గూండాగిరికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడేది లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై స్పందించారు.

కోట్లాది రూపాయిలు కొల్లగొట్టిన బిఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలోనే ఉన్నాం లేదా మళ్లీ అధికారంలోకి వస్తామనే భ్రమతో మాట్లాడుతున్నారు.

వారి అవినీతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. అయినా ఇంకా అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటూ ఈ ప్రభుత్వంపై గుడ్డకాల్చి వేసినట్లు మాట్లాడుతున్నారు.

గత పదేళ్లలో వారు అంటించుకున్నబురదను ఇప్పటి ప్రభుత్వానికి లేదా మంత్రులకు అంటించాలని చూస్తున్నారు.

ఐదేళ్ల పాలనకు ప్రజలు కాంగ్రెస్ కు అధికారమిస్తే మతి భ్రమించి రెండున్నరేళ్లకే గద్దె దిగమని డిమాండ్ చేయడం హాస్యాస్పదం. ఈ రెండున్నర సంవత్సరాలలో ఏం జరిగిందో ఎలాంటి తీర్పులు వచ్చాయో రాష్ట్రప్రజలకు, దేశానికి తెలుసు.

ఏశాఖ అయినా సరే పిలిచిన టెండర్ మొత్తం కంటే మూడు నాలుగు రెట్లు అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనం. ఇలాగే వారి ప్రవర్తన కొనసాగితే రానున్న కాలంలో వారికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు.

మీ సవాల్ ను స్వీకరించి మా మంత్రులు వస్తే మీరు రాకుండా పరారయ్యారు. మా మంత్రులు అక్కడే గంట వరకూ వేచి చూసి మీడియాతో మాట్లాడి వచ్చారు. అసెంబ్లీ లో కూడా మీరు ఏం మాట్లాడతారో మాకు తెలుసు. దానికి కూడా తేదీని ఖరారు చేస్తాం.. అని పొంగులేటి అన్నారు

## గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం నేతల అరెస్ట్.. టెన్షన్...

వార్తా 2 లో

ప్రజాబలం

03 జూలై 2026 శుక్రవారం

# అటు మణిపూర్..

# ఇటు బెంగాల్

మణిపూర్ సమస్య గత మూడేళ్లుగా జాతీయ చర్చల్లో ముందు వరుసలో ఉంది. మీడియా దానిని విస్తృతంగా కవర్ చేసి, కేంద్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు అనేక కోణాల నుంచి ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు ఆ ప్రస్తావన దాదాపు మాయమైంది. ఇది యాదృచ్ఛికం కాదు. భద్రతా దళాలు నిరంతరంగా ఉగ్రవాద ఏరివేత కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, మీడియా ఆ సాధనలను నిశ్శబ్దంగా వదిలేసింది. ఇది మీడియా కవరేజ్‌లో ఉన్న ఎంపికాత్మక విధానాన్ని స్పష్టం చేస్తుంది.మొదట్లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలు, జాతి ఉద్రిక్తతలు, స్థానభ్రంశం చెందిన కుటుంబాల కథనాలు రోజూ మీడియాలో నిండి ఉండేవి. కేంద్ర ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోలేదని, శాంతి ప్రక్రియ విఫలమైందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇది రాజకీయ వ్యూహంగా మారి, ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు ఉపయోగపడింది. ఇప్పుడు పరిస్థితి మారింది. భద్రతా దళాలు సమర్థవంతంగా పని చేస్తున్నప్పటికీ, ఆ వార్తలు ప్రధాన మీడియాలో కనిపించడం లేదు. ఇది "వార్తలు ఎప్పుడు ముఖ్యం అవుతాయి?" అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. హింస తగ్గినప్పుడు లేదా ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకున్నప్పుడు కవరేజ్ తగ్గడం సాధారణం కాదు. ఇది మీడియా యొక్క ఎంపికాత్మక విధానాన్ని, రాజకీయ వ్యూహాలను ప్రతిబింబిస్తుంది.మణిపూర్‌లో ఉగ్రవాద ఏరివేత పూర్తి స్థాయిలో కొనసాగుతోంది. ఇటీవల మణిపూర్ పోలీస్, కేంద్ర సాయుధ బలగాలు (సీఆర్పీఎఫ్, కోబ్రా, ఆర్ఏఎఫ్, అస్సాం రైఫిల్స్) కలిసి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్, బిష్ణుపూర్ తదితర ప్రాంతాల్లో ఉగ్రవాదుల హైడౌట్లపై దాడులు, శోధన కార్యకలాపాలు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 86 ఆయుధాలు, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఇది ఉగ్రవాదుల సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీసే చర్య. ఇటువంటి ఆపరేషన్లు కేవలం ఒక్కసారి కాక, నిరంతరంగా జరుగుతున్నాయి. ఇవి రాష్ట్రంలో శాంతి, భద్రతను పునరుద్ధరించేందుకు కీలకం. ఇంతటి సాధనలు ఉన్నప్పటికీ మీడియా దృష్టి మరలలేదు.ఉగ్రవాదులు ఇంకా మణిపూర్ వాసులను భయపెట్టడం, అశాంతి సృష్టించడం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కుకీ సముదాయం మీద దాడులు, బెదిరింపులు నివేదించబడుతున్నాయి. ఇది రాష్ట్రంలోని సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోంది. ఉగ్రవాదులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచి ఉంచడం, దాడులు చేయడం ద్వారా శాంతి ప్రక్రియకు అడ్డంకి కలిగిస్తున్నారు. భద్రతా దళాలు ఈ ముప్పును తట్టుకోవడానికి, ఉగ్రవాదులను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. కానీ ఇది ఒక్కటే సరిపోదు. రాజకీయ సంవాదం, సమన్వయం కూడా అవసరం.మణిపూర్ సమస్య మూలాలు జాతి ఉద్రిక్తతలు, భూమి, ఎస్టీ హోదా వంటి సమస్యలలో ఉన్నాయి. రెండు వర్గాల మధ్య హింస జరిగింది. దీనిలో ఉగ్రవాద సంస్థలు రెండు వైపుల నుంచి కూడా పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను మోహరించి, ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలి ఆయుధ స్వాధీనాలు ఈ ప్రయత్నాల సాఫల్యాన్ని చూపుతున్నాయి. మరోవైపు, మీడియా ప్రారంభంలో హింసను, ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసింది. ఇప్పుడు భద్రతా దళాల సాధనలు, ఉగ్రవాదులపై ఏరివేతలు జరుగుతున్నప్పటికీ నిశ్శబ్దం పాటిస్తోంది. నిజమైన శాంతి కోసం భద్రతా చర్యలతో పాటు రాజకీయ పరిష్కారం, ఇరు వర్గాల మధ్య విశ్వాసం పెంపు అవసరం. మణిపూర్‌లో శాంతి సాధించడం సులభం కాదు. కానీ భద్రతా దళాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. మరో వైపు శ్చిమ బెంగాల్‌లో మే నెలలో బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారి రెండు నెలల్లోనే సరిహద్దు భద్రత, చొరబాటుదారుల సమస్యపై దృష్టి సారించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఒక సంక్లిష్ట సమస్య పరిష్కారానికి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసలను అరికట్టడం, ఇప్పటికే ఉన్నవారిని గుర్తించి తరలించడం ఈ చర్యల్లో ముఖ్యాంశాలు.బంగ్లాదేశ్ సరిహద్దులో బీఎస్ఎఫ్ బలగాలు బలోపేతం చేయడం, 50 కిలోమీటర్ల పరిధిలో వారికి మరిన్ని అధికారాలు ఇవ్వడం, అవసరమైతే కాల్పులకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో బంగ్లాదేశ్ బార్డర్ గార్డ్స్ నుంచి వచ్చే ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ప్రభుత్వ వాదన ప్రకారం చొరబాట్లు గణనీయంగా తగ్గాయి. అదనంగా బీఎస్ఎఫ్‌కు 142 ఎకరాల భూమి కేటాయించడం, ఫెన్సింగ్ పనులు ప్రారంభించడం వంటి అంశాలు సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయి. త్రిపురలో ఇప్పటికే ఫెన్సింగ్ జరుగుతుండగా, బెంగాల్‌లో కూడా ఇలాంటి చర్యలు వేగవంతం అవుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఈ సమస్యపై సడలింపు చూపిందని, అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ విధానం మారింది. సంక్షేమ పథకాలు నిజమైన పౌరులకు మాత్రమే అందేలా చూస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించే నెట్‌వర్క్‌లను ఛేదించడం, ఉగ్రవాద సంబంధాలను గుర్తించడం వంటి చర్యలు కూడా భాగం. ఈ చర్యలు సరిహద్దు రాష్ట్రాలలో భద్రతను మెరుగుపరచడానికి, వనరులను స్థానికులకు మళ్లించడానికి ఉద్దేశించినవి. అస్సాం, త్రిపురలో ఇప్పటికే ఇలాంటి ఏరివేతలు జరుగుతున్న నేపథ్యంలో బెంగాల్‌లో కూడా వేగం పుంజుకుంది. బంగ్లాదేశ్ వైపు నుంచి హెచ్చరికలు కూడా ఉన్నాయి.మొత్తంమీద, భద్రతా దృక్పథం నుంచి ఇది సానుకూల మార్పుగా కనిపిస్తోంది. అయితే విజయం సాధించాలంటే న్యాయబద్ధమైన ధృవీకరణ, దౌత్య సంబంధాలు, స్థానికుల మద్దతు అవసరం. ఇలాంటి విధానాలు ఇతర సరిహద్దు రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారవచ్చు, కానీ అమలులో సమతుల్యత ముఖ్యం.

# చర్చలకు సిద్ధం.. ఎప్పుడైనా..ఎక్కడైనా



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు ,కేటీఆర్ గురుకులాల పై ఆరోపణలు చేశారు.. ఆరోపణలు ఆధారాలతో సహా నిరూపించాలి.. మేము చర్చకు సిద్ధం గన్ పార్క్ వద్దకు వచ్చాం. మీ మాజీ మంత్రులు ఆధారాలతో సహా వస్తె ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

గురువారం నాడు అయన గన్ పార్క్ దగ్గర మీడియాతో మాట్లాడారు.

మంత్రి మాట్లాడుతూ మొత్తం టెండర్లు 1143 కోట్లు ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అని ఆరోపణలు చేశారు. ప్రవీణ్ కుమార్ కరీంనగర్ ఎస్పీ గా ఉన్నప్పుడు విద్యార్థి నాయకులుగా మా నిజాయితి తెలుసు. మేము చర్చ చేయడానికి గన్ పార్క్ వద్దకు వచ్చాం. మొత్తం కొనుగోలు ప్రక్రియలో 687.77 కోట్లు టెండర్లు ,ప్రభుత్వ రంగ సంస్థలు 455.23 కోట్లు ఇవ్వడం జరిగింది..మొత్తం 1143 కోట్లు . మొత్తం టెండర్లు 1143 కోట్లు అయితే 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు మఫాత్ లాల్ బట్టలు ధరించవద్దా. మాఫత్ లాల్ మాకు ఏమైనా చుట్టమ. తెలంగాణ పోరాట వీరులుగా మేము బహిరంగ చర్చకు సిద్ధం. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నువ్వు ఐపీఎస్ గా చేసిన వ్యక్తివి చట్టసభల్లో లేవు.. మాజీ మంత్రులు చర్చకు రావాలి. దేవాలయం లాంటి శాసనసభలో ఆరోపణలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మొత్తం టెండర్లు కూడా 2 వేల కోట్లు కాదు, ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు . ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా గత 10 సంవత్సరాలుగా సోషల్ వెల్ఫేర్ లో మీరు చేసిన అవినీతిపై విచారణ చేయాలని సీఎం కు ముగ్గురం మంత్రులం విచారణ చేయాలని లేఖలు రాస్తామని అన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ గత 10 సంవత్సరాలుగా అవినీతి చేసిన వ్యక్తి ఏదో మాట్లాడడం కాదు. మేము తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర అసెంబ్లీ ముందు ఉన్నాం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మేము ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాం..ఎవరికి పడితే వారికి జవాబు చెప్పం.. మీ మాజీ మంత్రులు రావాలి. మీ దగ్గర ఆధారాలు తీసుకొని రావాలి. టెండర్లు పారదర్శకంగా ఉందా లేదా చూస్తాం... అందులో ఏ కంపెనీ వస్తె దానికి ఇచ్చారు. కేసీఆర్ ని కోరుతున్న ఇలాంటి దగల్బాజి వారిని జాగ్రత్తగా ఉంచండి. మేము అవినీతి చేసినట్టు నిరూపిస్తే మీ దగ్గర ఆధారాలు చూపిస్తే మేము ముక్కు నెలకు రాసి రాజీనామా చేస్తాం. శాసన సభ కి రండి చర్చిద్దాం.. లేదా ప్రెస్ క్లబ్ కి మేము మంత్రులుగా వస్తాం మీ మాజీ మంత్రులు రావాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరగాలని పని చేస్తున్నాం. 27 గురుకులాలు ఉంటే అందులో మీకు సంబంధించిన ప్రైవేట్ భవనాల్లో పెట్టుకున్నారు.. మేము ఎక్కడ బకాయిలు లేకుండా గ్రీన్ చానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ప్రవీణ్ కుమార్ ఒళ్ళు,నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..ఎవరు ఏది పడితే అది మాట్లాడితే జాగ్రత్త. కేసిఆర్ శాసనసభ కు రావాలి మేము చర్చకు సిద్ధం.. మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మేము తప్పు జరిగితే అధికార పార్టీపైనే కోట్లాడిన వ్యక్తులమని అన్నారు.

# గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం

## నేతల అరెస్ట్.. టెన్షన్...



హైదరాబాద్, జూలై 2 తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఈ ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తీరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉండే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంకో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయాదని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

**పారిపోయారన్న కేటీఆర్**

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పారిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయంది కూడా వారేనని అన్నారు.తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడయా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా తాము బయల్దేరితే తెలంగాణ భవన్ దాటక ముందే అరెస్టు చేస్తున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జూపల్లికి తన శాఖలో ఏ జరుగుతుందో తెలియదని, ముఖ్యమంత్రి, ఆయన మధ్య జరిగిన పంచాయితీకి ఒక అధికారి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చర్చకు వస్తానని చెప్పి పారిపోయారని అన్నారు. అసమర్థుడి జీవన యాత్రలా సీఎం రేవంత్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మించామని, దాని కంటే ఒక్క ఇంటినైనా నిర్మిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు.

## విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులతో పాటు రాష్ట్రంలోని 1 లక్షా 50 వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా ఈ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానించింది.

వీబీజీ రామ్‌జీ పథకంపై రాష్ట్రాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని మంత్రివర్గ సమావేశం భావించింది.

మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మీడియాకు వెల్లడించారు.

కూలీలకు ఉపాధి భద్రత కల్పించాలన్న లక్ష్యంతో 2006 లో యూపీఏ ప్రభుత్వ హయాంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ పథకంపై గతంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో నియమించిన మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై సమావేశం సుదీర్ఘంగా చర్చించినట్టు వారు తెలిపారు.

నిరుపేదల హక్కుల హరించే విధంగా ఉన్న వీబీజీ రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా యధాతథంగా అమలు చేస్తోందని అన్నారు. గత్యంతరంలేని, అనివార్య పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు నష్టం జరగొద్దని ఆ పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని భావించినట్టు చెప్పారు.

కొత్తగా అందుబాటులోకి వస్తున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్‌నగర్, ఎల్‌బీ నగర్, అల్వాల్ టిమ్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది నియమించడానికి 6,278 పోస్టులు మంజూరు చేసింది.

ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇక్కడ అందించే వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు జారీ చేయాలని నిర్ణయించారు.

హైదరాబాద్ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్ –1 లో గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల మేరకు పూర్తి చేయడానికి మంత్రిమండలి పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఫేజ్–1 ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ. 7,345 కోట్లు మంజూరు చేస్తూ కేబినేట్ ఆమోదం తెలిపినట్టు మంత్రులు పేర్కొన్నారు.

## ప్రతిష్ట మైన ఓటర్ల జాబితా 'సర్ 'తయారీకి ప్రజలుసహకరించండి

## ఓటర్ల క్లబ్ అధ్యక్షులు జి హన్మంత్ రావు విజ్ఞప్తి



హైద్రాబాద్ జులై 2 ;ప్రజాస్వామ్యానికి ఓటే పునాదని,ప్రతిష్ట మైన ఓటర్ల జాబితా 'సర్ 'తయారీకి ప్రజలు సహకరించాలని ఓటర్ల క్లబ్ అధ్యక్షులు జి హన్మంత్ రావు విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ మిరాలం మండి లో సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను హన్మంత్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)

అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" SIR ( ప్రత్యేక సమగ్ర సవరణ ) నిర్వహిస్తోందన్నారు. తెలిపారు. ఇంటింటికీ వస్తున్న దీూా ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేస్తారు పౌరులు అందరూ ప్రతిష్ట మైన ఓటర్ల జాబితా తయారీక సహకరించాలని కోరారు.

## సనాతన ధర్మ సందేశం'నాగబంధం'సినిమా

## లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చెర్మెన్ జస్మాత్ పటేల్






హైద్రాబాద్ జులై 2: సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి 'నాగబంధం' సినిమా ఎంతో దోహద పడుతుందని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చెర్మెన్ జస్మాత్ పటేల్ అన్నారు. సనాతన ధర్మ సందేశంతో 'నాగబంధం' విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి నిర్మించిన డివైన్ అడ్వెంచర్ మూవీ 'నాగబంధం' ఈ నెల 3న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులముందుకురానున్న సందర్భంగా

హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా జస్మాత్ పటేల్ మాట్లాడుతూ

మన భారతీయ సంస్కృతి, మూలాలను ఆవిష్కరించే గొప్ప కథ ఇదని, ప్రజలకు సనాత ధర్మ సందేశాన్ని అందిస్తుందని అన్నారు. పద్మనాభ స్వామి ఆలయం తాలూకు సెట్ ప్రేక్షకులను భక్తిప్రపంచంలోకి తీసుకెళు_ందని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా నాగబంధం సినిమా నిర్మాత సినిమాలోని నటీనటులను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యకర్సమం లో నిషితా నాగారెడ్డి, నటుడు విరాట్ కర్ణ మరియు నటి నభా నటేష్‌లకు లవ్ ఫర్ కౌ జ్ఞాపికను జస్మా పటేల్, ఎబి చైతన్య దాస్ స్వామి మహేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చోటు ఏది

నువ్వు చంద్రబాబు ఆంధ్ర బానిసవు

యాదాద్రి నర్సన్న సాక్షిగా నిరూపితమైంది

రేవంత్ ఇదేం బానిసత్వం....

టిటిడి తరహాలో సలహా మండలి ఏర్పాటు చేయాలి

బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి జులై 2 :తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా గతంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి డివిజన్ ఇన్చార్జిగా ఉన్న చింతల వెంకటేశ్వర రెడ్డి నాయకత్వంలో ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కూర్చొని సంవత్సరంలో ఏర్పాటు చేసిన బోర్డు సభ్యుల నియామకంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ?? మందిని నియమిస్తే, ??గురు సభ్యులను చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బోర్డు సభ్యులుగా తీసుకోవడం జరిగింది.



ముగ్గురు సభ్యులు భువనగిరి నుంచి ఒకరు యాదగిరిగుట్ట నుంచి తీసుకోవడం జరిగింది ఈరోజు ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం అత్యంత బాధాకరమని చింతల వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రభుత్వం డబ్బున్న బడా నాయకులకు అవకాశం కల్పించారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు లోకల్ వాళ్లకు ఒక్కరు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించారు.

ఆరోజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో కూర్చొని బోర్డు ఏర్పాటు చేశారు ఈ విషయం అప్పటి కాంగ్రెస్ నాయకులకు అందరికీ తెలిసేది సామాన్య మానవులకు సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పించారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే స్పందించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మరో ఆరుగురిని యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించాలని దీ=ూ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

చరిత్రలో స్థానికులకు ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించకపోవడం ఇదే మొదటిసారి.. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

టిటిడి సలహా మండలి ఏర్పాటు చేయాలి

టిటిడి తరహాలో యాదగిరిగుట్ట దేవస్థానాన్ని అభివృద్ధి పరుస్తున్న – క్రమంలో.. తిరుపతి దేవస్థానం మాదిరిగా సలహా మండలిని ఏర్పాటు చేయాలని... అందులో స్థానికులకు తప్పకుండా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవస్థానం బి స్థానికుల మధ్య వారదులుగా.. అనుసంధాన కర్తలు వారు పని చేస్తారని ఆయన చెప్పారు. స్థానిక సలహా మండలి ఆ సభ్యులు పని చేయడానికి...

సమస్యలను స్థానికంగానే ఆధ్యాత్మిక వాతావరణంలో పరిష్కరించుకోవడానికి వీలుఏర్పడుతుందన్నారు

స్థానిక ధర్మకర్తను నియమించకపోవడంతో స్థానిక భక్తులు తీవ్ర నిరాశకు లోనయ్యారని అన్నారు.

ధర్మకర్తల మండలి కూర్పుపై ప్రభుత్వం పునరాలోచించాలని.. భవిష్యత్తులో స్థానిక యాదాద్రి–భువనగిరి జిల్లాతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా భక్తులు హర్షించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని వెంకటేశ్వర రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్

## తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?

## కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్



హైద్రాబాద్ జులై 2 : అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?అని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ప్రశ్నించారు.నేడు దీ=ూ పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. ౧=ూ పేరుతో కవిత రాజకీయ డ్రామాలాడుతున్నారని ఆమె విమర్శించారు

నీళ్ళు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి.. రాజకీయ ఉద్యోగాలు కేవలం ఒక్క ఫ్యామిలీకే దక్కడం వాస్తవం కాదా.?అని అన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. తమ ఆస్తులు పెంచుకున్న చరిత్ర వాళ్ళది దుయ్యబట్టారు. వాళ్ల దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే.. రేవంత్ రెడ్డి సర్కార్ పై నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది ఈ కల్వకుంట్ల కుటుంబం మన్నారు.

ఇకనైనా దీ=ూ పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. ౧=ూ పేరుతో కవితలు ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఆపాలని ఇందిరా శోభన్ హితవు పలికారు

## హైదరాబాద్‌లో వర్షాకాల సవాళ్లు -- శాశ్వత డ్రైనేజీ వ్యవస్థే పరిష్కారం


## (సి.హెచ్.ప్రతాప్)

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తున్న కొద్దీ వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. కొద్ది గంటలపాటు కురిసే భారీ వర్షానికే ప్రధాన రహదారులు జలమయం కావడం, ట్రాఫిక్ స్తంభించడం, లోతట్టు ప్రాంతాలు నీట మునగడం, ప్రజల దైనందిన జీవనం అస్తవ్యస్తం కావడం ప్రతి ఏడాది పునరావృతమవుతున్న దృశ్యాలుగా మారాయి. తాత్కాలిక చర్యలతో ఈ సమస్యకు పరిష్కారం లభించదని గత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. నగర అవసరాలకు అనుగుణంగా సమగ్ర, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను రూపొందించడం కాలానుగుణ అవసరం. గతంలో నగర పరిమితులు చిన్నవిగా ఉండగా నిర్మించిన మురుగునీటి కాలువలు, వర్షపు నీటి డ్రైనేజీ వ్యవస్థలు నేటి జనాభా, నిర్మాణాల విస్తరణకు సరిపోవడం లేదు. సహజ నీటి ప్రవాహ మార్గాల ఆక్రమణ, చెరువుల విస్తీర్ణం తగ్గడం, వర్షపు నీటి కాలువల్లో చెత్త పేరుకుపోవడం వంటి కారణాలు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. వర్షపు నీరు వేగంగా వెళ్లే మార్గాలు లేకపోవడంతో రోడ్లు తాత్కాలిక జలాశయాలుగా మారుతున్నాయి.ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నెట్‌వర్క్‌ను నగరవ్యాప్తంగా అభివృద్ధి చేయాలి. నగర విస్తరణకు అనుగుణంగా కొత్త డ్రైనేజీ మార్గాలను నిర్మించడంతో పాటు పాత వ్యవస్థను శాస్త్రీయంగా విస్తరించాలి. చెరువులు, నాలాలు, వాగులను పరస్పరం అనుసంధానం చేస్తూ వర్షపు నీరు సహజంగా ప్రవహించే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. వర్షాకాలానికి ముందే డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, ఆక్రమణలను తొలగించడం, ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థంగా అమలు చేయడం కూడా అంతే కీలకం.సాంకేతిక పరిష్కారాలతో పాటు ప్రజల్లో అవగాహన పెరగడం కూడా అవసరం. డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా ఉండటం, వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం, ప్రతి నిర్మాణంలో వర్షపు నీటి నిర్వహణకు అనువైన ఏర్పాట్లు కల్పించడం నగర వరదల తీవ్రతను తగ్గించగలవు.హైదరాబాద్ ప్రపంచ స్థాయి మహానగరంగా ఎదుగుతున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాలూ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలి. వర్షాకాల సమస్యలను కేవలం అత్యవసర పరిస్థితులుగా కాకుండా పట్టణ ప్రణాళికలో భాగంగా పరిగణించి శాశ్వత పరిష్కారాలను అమలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ నగరాన్ని వరదల నుంచి కాపాడడమే కాకుండా, ప్రజల భద్రత, ఆర్థిక కార్యకలాపాల నిరంతరత, పర్యావరణ సమతుల్యతకు బలమైన పునాదిగా నిలుస్తుంది.

# పోలీసులను అడ్డం పెట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం...

## గురుకులాల టెండర్ల అవినీతిని బయటపెడతామనే భయంతోనే హరీశ్ రావు అరెస్టు:ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:



సంగారెడ్డి/గురుకులాల టెండర్లలో జరిగిన వేల కోట్ల రూపాయల అవినీతిని ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకురావడానికి వెళ్తున్న మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావుని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం అత్యంత దుర్మార్గమైన, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు,ప్రతిపక్షం అవినీతిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, పోలీసులను అడ్డం పెట్టుకుని గొంతు నొక్కే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు,నిజం చెప్పే వారిని అరెస్టు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన అవినీతిని తానే ఒప్పుకున్నట్టేనని విమర్శించారు,గురుకులాల టెండర్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని కాంగ్రెస్ మంత్రులు గొప్పలు చెప్పి,బహిరంగ చర్చకు సవాల్ విసిరారని, ఆ సవాల్‌ను హరీశ్ రావు స్వీకరించి ఆధారాలతో గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు బయలుదేరగానే భయంతో వెనక్కి తగ్గి,చివరకు పోలీసులను రంగంలోకి దించి అరెస్టు చేయించడం వారి నైతిక దివాళాకోరుతనానికి నిదర్శనమని చింత ప్రభాకర్ ధ్వజమెత్తారు,కాంగ్రెస్ మంత్రులకు నిజంగా చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే హరీశ్ రావు చూపిస్తున్న ఆధారాలపై ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు రావాలని, కానీ ఆధారాలకు సమాధానం చెప్పలేక అరెస్టులతో నోరు మూయించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లు" కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం ఉందని ఆయన ఎద్దేవా చేశారు,అరెస్టులు, అక్రమ నిర్బంధాలతో బీఆర్‌ఎస్ నాయకుల పోరాటాన్ని ఆపలేరని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాల పేరుతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ, వేల కోట్ల రూపాయలను బడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రజల ముందు పూర్తిస్థాయిలో ఎండగడతామని హెచ్చరించారు,ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయాలని చూసే కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి తెలంగాణ ప్రజలు తగిన సమయంలో గట్టి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

# పారిశ్రామిక వృద్ధికి సాధ్యం నీటి భద్రతనే కీలకం...

## టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి "నీటి భద్రత - పారిశ్రామిక స్థిరత్వం" సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 2(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ సహజ వనరుల కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు,ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'ది పార్క్' హోటల్‌లో గురువారం జరిగిన "నీటి భద్రత - పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు,ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ నీటి భద్రత లేకపోతే శాశ్వత పారిశ్రామిక వృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు,భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రతి పారిశ్రామిక పార్కులోనూ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను తప్పనిసరి చేస్తామని వెల్లడించారు,పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణకు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు కేటాయించాలని ఆమె పిలుపునిచ్చారు,భూగర్భ జలాలు పడిపోతున్న ప్రస్తుత తరుణంలో పరిశ్రమలు (ఐఓటీ)ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి స్మార్ట్ సాంకేతికతను ఉపయోగించుకుని నీటి వృధాను, లీకేజీలను అరికట్టాలని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.




# ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్త పడాలి - ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్, జూలై 2 ప్రజాబలం ప్రతినిధి:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గురువారం ఝరాసంగం మండల కేంద్రం, కోహీర్ పట్టణంలో పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను బీఎల్‌ఓలు, బీఎల్ఏలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి అధికారులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సవరణ ప్రక్రియ నిర్వహించాలని కోరారు. బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం, కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, మాజీ ఎంపీపీ సంగమేశ్వర్, సీనియర్ నాయకుడు కలీమ్, యువ నాయకుడు కొనింటి మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన నాయకుడు ముందస్తు అరెస్ట్




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి జూలై 2** గురువారం రోజున హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో తెలంగాణ అమరవీరుల స్మారక నిర్మాణం కోసం 250 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన చేపట్టిన భూపోరాటానికి మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరిన తెలంగాణ రక్షణ సేన జమ్మికుంట మండల ఇన్‌చార్జి అంబాల హరీష్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

# పెద్దిరెడ్డి, చెవిరెడ్డిలతో నెగ్గేదెలా

తిరుపతి,జూలై 2 వైసీపీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ బలం పుంజుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా సీనియర్ల మధ్య పెద్ద వైరం నడుస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతల మధ్య ఇప్పుడు విభేదాలు పతాక స్థాయికి చేరినట్లు టాక్ నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి ఆ ఇద్దరు నేతల విషయంలో ఎటు తేల్చుకోలేకపోతున్నట్లు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు అంటేనే ముందుగా గుర్తొచ్చేది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మొన్నటి ఎన్నికల్లో ఆ జిల్లా నుంచి పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు గెలిచారు. అదే సమయంలో రోజాతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి వారు ఓడిపోయారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి మాట నడిచేది చిత్తూరు జిల్లాలో. రాయలసీమలో సైతం ఆయన హవా ఉండేది. అటువంటిది ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత.. పెద్దిరెడ్డి కి వ్యతిరేకంగా చెవిరెడ్డి పావులు కదుపుతున్నట్లు ప్రచారంలో ఉంది.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి హవా అంతా ఇంతా కాదు. ఏకంగా కుప్పంలో చంద్రబాబును, హిందూపురంలో బాలకృష్ణను ఓడించేందుకు ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. అదే సమయంలో సొంత పార్టీ వారు సైతం ఆయన కనుసన్నల్లో ఉండాల్సిందే. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పేవి కావు. అందుకే అప్పట్లో ఆర్కే రోజాతో పాటు చెవిరెడ్డి లాంటివారు పెద్దిరెడ్డి విషయంలో చాలా గౌరవభావంతో ఉండేవారు. దానికి ప్రధాన కారణం భయం. అయితే ఇప్పుడు వైసీపీ ఓడిపోయిన తర్వాత పెద్దిరెడ్డి విషయంలో వైసీపీ నేతల తీరు మారింది.ప్రధానంగా ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్రంగా విభేదిస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి రాయలసీమను చూసేవారు. ఆయన కుమారుడు మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి వెంట నిత్యం తాడేపల్లి కార్యాలయంలోనే ఉండేవారు. కానీ ఇప్పుడు మద్యం కుంభకోణం కేసు పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి విషయంలో పెద్దిరెడ్డి వైఖరి మారినట్లు ప్రచారంలో ఉంది. అదే సమయంలో తాడేపల్లి లో చేరారు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. పెద్దిరెడ్డి ఫ్యామిలీ విషయంలో జగన్ చెవిరెడ్డి ఇస్తున్న సమాచారాన్ని నమ్ముతున్నారని పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం సాగుతోంది. దీంతో ఆ ఇద్దరు నేతల మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరాయని.. ఆ ఇద్దరు నేతలను సర్ది చెప్పలేక జగన్మోహన్ రెడ్డి బాధపడుతున్నట్లు ప్రచారంలో ఉంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# మర్పల్లి సయ్యద్ పటేల్ జాతర పండగలో నీలి శ్రీకాంత్ దుమ్ము లేపుతున్న షేర్ బ్యాండు





**వికారాబాద్ ప్రతినిధి జూలై 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;** మర్పల్లి సయ్యద్ పటేల్45వ పండగ జాతరలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత యువ నాయకుడు ప్రజాసేవలో ముందుండి తన వంతు కృషి చేస్తున్న నీలి శ్రీకాంత్ సయ్యద్ పటేల్ జాతరలో పాల్గొన్నారు జాతర పండుగలో షేర్ బ్యాండ్తో దుమ్ము లేపి కొడుతున్న విన్యాసకులు సయ్యద్ పటేల్ పండుగలు గుర్రాలు వంటలు విన్యాసాలు చేస్తూ నాట్యాలు ప్రదర్శిస్తూ సయ్యద్ పటేల్ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించినట్టు తెలిపారు పండుగలో చిన్నలు పెద్దలు వృద్ధులు యవ్వనస్తులు నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ ఘనంగా నిర్వహించినట్టు సయ్యద్ పటేల్ కమిటీ నిర్వాహకులు పెద్దలు సంతోషంగా పండుగ నిర్వహించినట్లు తెలిపారు

# ఉస్మాన్ మటన్ షాప్ పేరుతో మటన్ లో బీఫ్ కలిపి హోటళ్లకు సరఫరా.. వ్యక్తి అరెస్ట్.

.హైదరాబాద్: మల్లేపల్లి, హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మటన్‌లో బీఫ్ కలిపి పలువురు హోటళ్లకు సరఫరా చేస్తున్నాడనే ఆరోపణలపై ఉస్మాన్ అనే వ్యక్తిని సీసీఎస్ (అఊా) క్రైమ్ ఇద్దరిని అదుపులోకి తీసుకొని ఊ--ఈజీబబి కు అప్పగించడం జరిగింది. అనంతరం హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో ఉస్మాన్ నిర్వహిస్తున్న మటన్ షాప్‌లో మటన్‌తో పాటు బీఫ్‌ను కలిపి విక్రయించి హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అనంతరం నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల కోసం హబీబ్‌నగర్ పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన హబీబ్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సరఫరా చేసిన మాంసం నమూనాలను పరీక్షలకు పంపే అవకాశమున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

# బీజేపీలో నెక్స్ జన్ లీడర్ షిప్...

న్యూఢిల్లీ, జూలై 2, భారతీయ జనతా పార్టీ లో ఊహించని రీతిలో సమూల ప్రక్షాళనకు తెరలేచింది. కేవలం కేంద్ర మంత్రివర్గంలోనే కాదు.. అటు పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ పెను మార్పులు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ద్వయం గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ, అమిత్ షాల తర్వాత ఢిల్లీ బీజేపీలో అత్యంత శక్తివంతమైన చక్రం తిప్పుతున్న జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, టికెట్ల కేటాయింపులను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాతృ సంస్థకు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.బీఎల్ సంతోష్ ను మార్చడం కేవలం ఒక వ్యక్తిని మార్చడం కాదు, ఇది రాబోయే 15-20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీజేపీ వేస్తున్న ఒక చారిత్రాత్మక అడుగు. ప్రస్తుతం 70 ఏళ్ల వయస్సుకు చేరువవుతున్న సీనియర్ నేతల స్థానంలో, సాంకేతికతపై పట్టు ఉండి, మారుతున్న యువ భారతదేశ ఓటర్ల నాడిని పట్టుకోగల నెక్స్ట్ జనరేషన్ లీడర్లను కీలక స్థానాల్లో కూర్చోబెట్టాలని మోదీ-షా భావిస్తున్నారు. పార్టీని తదుపరి తరానికి సజావుగా పాస్ చేసే ప్రక్రియలో భాగంగానే ఈ సంస్థాగత శస్త్రచికిత్సకు శ్రీకారం చుట్టారని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ కోటా నుండి వచ్చి బీజేపీ జాతీయ సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బీఎల్ సంతోష్.. పార్టీలో అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. అయితే, గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యడియూరప్ప లాంటి మాస్ లీడర్లను కాదని ఆయన అనుసరించిన కొన్ని క్షేత్రస్థాయి వ్యూహాలు పార్టీని ఘోరంగా దెబ్బతీశాయనే అసంతృప్తి అధిష్ఠానంలో బలంగా నాటుకుపోయింది. సౌత్ ఇండియాలో బిగ్గెస్ట్ గేట్‌వే అయిన కర్ణాటకను చేజార్చుకోవడం, అలాగే కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో టికెట్ల పంపిణీలో లోపాలు ఉండటం వల్లే పార్టీ ఆశించిన మెజారిటీని సొంతంగా సాధించలేకపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదికలు మోదీ-షాలకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌లో సరికొత్త రక్తాన్ని ఎక్కించక తప్పదని ఢిల్లీ పెద్దలు డిసైడ్ అయ్యారు. బీజేపీ లేదా సంఘ్ పరివార్ వ్యూహాల్లో జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవి అత్యంత శక్తివంతమైనది. ఈ స్థానంలో ఉన్న వ్యక్తి నేరుగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి, బీజేపీ అధినాయకత్వానికి మధ్య ఒక బలమైన వంతెనలా పనిచేస్తారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి కంటే కూడా అంతర్గత నియామకాలు, క్రమశిక్షణ చర్యలు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌ల నివేదికలపై ఈ పదవిలో ఉన్న వ్యక్తికే ఎక్కువ పట్టు ఉంటుంది. గతంలో కుశభావ్ ఠాక్రే, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా, ఆ తర్వాత సంజయ్ జోషి, రామ్ లాల్ వంటి దిగ్గజాలు పనిచేసిన ఈ స్థానంలో మార్పు జరుగుతోందంటే.. పార్టీ సిద్ధాంత పరంగా, శైలి పరంగా చాలా పెద్ద మలుపు తిరగబోతోందని అర్థం. ఇటీవలి కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ తదితర ప్రముఖులు చేసిన కొన్ని వ్యాఖ్యలు, బీజేపీ అంతర్గత అంశాలపై విమర్శలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు , బీజేపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. బీఎల్ సంతోష్ హయాంలో సంఘ్‌కు, పార్టీకి మధ్య ఒక విధమైన కోల్డ్ వార్ నడిచిందనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు సంతోష్‌ను తిరిగి ఆర్ఎస్ఎస్‌కు పంపి, ఇరు వర్గాలకు ఆమోదయోగ్యుడైన సరికొత్త, సౌమ్యుడైన వ్యూహకర్తను ఆ స్థానంలో పెట్టడం ద్వారా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను మళ్లీ ఎన్నికల పోరాటాల్లో యాక్టివ్ చేయాలని మోదీ భావిస్తున్నారు. మొత్తానికి మోదీ 3.0 ప్రభుత్వ హయాంలో అటు కేబినెట్, ఇటు పార్టీ ఐడెంటిటీని పూర్తిగా మార్చేసే లాంగ్ టర్మ్ ప్లాన్ అమలవుతోంది కీలకమైన ప్రధాన కార్యదర్శుల మార్పుల ద్వారా సరికొత్త టీమ్ మోదీ రూపుదిద్దుకోనుంది. పాత సంకెళ్లను తెంచుకుని, కేవలం పనితీరు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ చేయబోతున్న ఈ మహా ప్రక్షాళన.. మిగిలిన రాజకీయ పార్టీలకు కూడా ఒక పెద్ద సంకేతాన్ని పంపుతోంది.

# కలకలం రేపుతున్న కుట్ర ఆరోపణలు

# టీవీకే ఎమ్మెల్యేలకు 35 కోట్ల ఆఫర్

చెన్నై, జూలై 2, ఏప్రిల్‌లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వివిధ పార్టీల మద్దతుతో ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. అయితే, సర్కారు ఏర్పడిన రెండు నెలల్లోనే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగిందనే వార్త సంచలనంగా మారింది. టీవీకే పార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టే ప్రయత్నాలు చేశారనేది ప్రధాన ఆరోపణ. టీవీకే ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుచేసి.. ముగ్గుర్ని అరెస్ట్ చేశారు.తమిళనాడు రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. దళపతి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (౨ఎఐ) సర్కారును కూల్చేందుకు చేసిన కుట్రను తమిళనాడు నిఘా, పోలీస్ యంత్రాంగం భగ్నం చేసింది. టీవీకేకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలతో బేరసారాలు సాగించి, వారిని ప్రలోభపెట్టిన ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ ఉన్నతాధికారితో పాటు ముగ్గుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు 15 మంది టీవీకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించడానికి కుట్ర జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.టీవీకే ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టి ఓ కన్సల్టెన్సీ సంస్థ ఉద్యోగిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డీఎంకే ఎమ్మెల్యే, మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి సంబంధాలున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ తర్వాత మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. చెన్నైలో ఒకర్ని అరెస్టు చేయగా, మిగతా ఇద్దరిని కరూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. కుట్ర, దాని విస్తృత నెట్‌వర్క్‌పై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.ఉత్తంగరై టీవీకే ఎమ్మెల్యే ఎన్ ఎలయరాజా చెన్నై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా కన్సల్టెన్సీ సంస్థ ఐపీడీఎస్‌కు చెందిన ఓ వ్యక్తి తనకు రూ.35 కోట్లు ఇచ్చారని ఆయన ఆరోపించారు. తర్వాత తనను బెదిరించారని, దీనిపై ఎవరితోనూ చర్చించవద్దని చెప్పారని ఎమ్మెల్యే ఆరోపించారు. అరెస్టైన ముగ్గురిలో ఒకరు సెంథిల్ బాలాజీ, అతడి సోదరుడు అశోక్‌కు సన్నిహితుడని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఈ పరిణామానికి ముందు డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మాట్లాడుతూ.. "త్వరలోనే టీవీకే ప్రభుత్వం కూలిపోతుందని, తమిళనాడులో ముందస్తు ఎన్నికలు రావడం ఖాయం" అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డీఎంకే వ్యూహాత్మకంగానే విజయ్ ప్రభుత్వంపై కుట్రకు తెరలేపిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై అధికార టీవీకే, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్‌కుమార్ డీఎంకేపై విరుచుకుపడ్డారు. "సెంథిల్ బాలాజీతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తులు, అలాగే 'కరూర్ గ్యాంగ్'కు ఇందులో ప్రత్యక్ష పాత్ర ఉంది... పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేయాలి. ఇలాంటి నీచ కార్యకలాపాలకు ముగింపు పలకాలి"అని కుమార్ అన్నారు.తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అన్నాడీఎంకే అధినేత ఎడప్పాడి పళనిస్వామితో డీఎంకే కుమ్మక్కయ్యిందని మంత్రి ఆరోపించారు. పలువురు టీవీకే ఎమ్మెల్యేలకు ఫిరాయింపుల కోసం డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. "ఈపీఎస్ తదితరులు దొంగదారిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు... ఈరోజు దాని స్వరూపాన్ని మనం చూస్తున్నాం. ఎంకే స్టాలిన్, ఉదయనిధి ఆదేశాల మేరకు సెంథిల్ బాలాజీ వంటి డీఎంకే కీలక వ్యక్తులు మా ఎమ్మెల్యేలను సంప్రదిస్తున్నారు. వారికి రూ.10 కోట్లు, 20 కోట్లు ఇస్తామని ఆఫర్ చేశారు" అని మంత్రి కుమార్ మండిపడ్డారు.అయితే, ఈ ఆరోపణలను డీఎంకే తోసిపుచ్చింది. టీవీకే కట్టుకథలు అల్లుతోందని ఎదురుదాడి చేసింది. దర్యాప్తు వివరాలను టీవీకే లీక్ చేసిందని డీఎంకే ఆరోపించింది. "కేవలం దర్యాప్తు వివరాలను లీక్ చేయడం ద్వారా ప్రజల్లో ఒక అభిప్రాయాన్ని సృష్టించాలని భావిస్తుంది. వారి ఆరోపణలు నిజం కాదని, కేవలం కల్పిత కథనాన్ని మాత్రమే సృష్టించడమే వారి ఉద్దేశమని ఇది స్పష్టం చేస్తోంది" అని డీఎంకే అధికార ప్రతినిధి శరవణన్ అన్నారు. ఒకవేళ, ఆధారాలుంటే సెంథిల్ బాలాజీని టీవీకే ప్రభుత్వం అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ చేశారు

## శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ఆలయ అర్చకులు, ఈవో వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంభిక సమేత శ్రీ వాయులింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రి నారా లోకేష్ కు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ సాయి ప్రసాద్, పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాల మధ్య చెత్త పంచాయితీ

అదిలాబాద్, జూలై 2, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర మధ్య మరోసారి చెత్త పంచాయతీ తెరపైకి వచ్చింది. దీంతో ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీదర్ మున్సిపాలిటీ చెత్తను తీసుకొచ్చి తమ గ్రామంలో వేస్తుండటంపై.. మల్లి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీదర్ నుంచి చెత్తతో వచ్చిన మున్సిపాలిటీ వాహనాలను అడ్డుకుని ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర గందరగోళం నెలకొంది.తెలంగాణ కర్ణాటక సరిహద్దులో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలోని బీదర్ మున్సిపాలిటీ చెత్తను.. తెలంగాణలోని మల్లి గ్రామం సమీపంలో డంప్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరసన బుధవారం తీవ్ర రూపం దాల్చింది. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉదయం నుంచే ఉద్రిక్త వాతావరణం నెలకొనగా.. ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు గంటల పాటు నిలిచిపోయాయి. చెత్త వాహనాలను గ్రామస్తులు అడ్డుకోవడంతో ఆగ్రహించిన అధికారులు ప్రధాన రహదారిపైనే చెత్త పారబోసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో బీదర్-మల్లి మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇరు రాష్ట్రాల పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామస్తులు ఆందోళన కొనసాగిస్తున్నారు. కొన్ని రోజులుగా బీదర్ మున్సిపాలిటీకి చెందిన వ్యర్థాలను తెలంగాణ సరిహద్దులోని మల్లి గ్రామ శివారులో పారబోస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ చెత్త కారణంగా కాలుష్యం పెరిగి.. దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని వారు పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని చెబుతున్నారు.చెత్తతో వచ్చిన మున్సిపల్ వాహనాలను బుధవారం రోజున మల్లి గ్రామస్తులు అడ్డుకోవడంతో ఈ పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. గ్రామస్తులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీదర్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది.. మల్లి-బీదర్ ప్రధాన రహదారిపైనే చెత్తను పారబోసినట్లు స్థానికులు ఆరోపించారు. సుమారు 40 వాహనాల చెత్తను రోడ్డుపై కుమ్మరించడంతో అంతర్రాష్ట్ర రహదారి పూర్తిగా మూసుకుపోయింది.దీంతో తెలంగాణ-కర్ణాటక మధ్య నడిచే ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండు వైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఇరు రాష్ట్రాల పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, రోడ్డుపై పారబోసిన చెత్తను తొలగించే ఏర్పాట్లు ప్రారంభించారు.తమ గ్రామ శివారులో డంపింగ్ యార్డు కొనసాగించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని మల్లి గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా సరిహద్దు ప్రాంతంలో చెత్త పారబోయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు.

# కవిత పార్టీకి బీఆర్ఎస్ బ్రేకులు!

హైదరాబాద్, జూలై 2, తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికరమైన రాజకీయ సమరం మొదలైంది. ఒకప్పుడు రాష్ట్ర గమనాన్ని మార్చిన టీఆర్ఎస్ అనే మూడక్షరాల పేరు ఇప్పుడు మళ్లీ తెరపైకి రావడమే కాకుండా, తీవ్ర ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరాల సుడిగుండంలో చిక్కుకుంది.భారత రాష్ట్ర సమితి నుంచి గతేడాది సెప్టెంబరు 2న కవిత సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత కవిత తన రాజకీయ భవిష్యత్తు కోసం సొంతంగా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 25న ఆమె అధికారికంగా సరికొత్త ప్రాంతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ పార్టీ ఆవిర్భవించిందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఈసీఐ నిబంధనల ప్రకారం.. తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను ప్రతిపాదించగా, అందులో 'తెలంగాణ రక్షణ సేన' పేరును పరిశీలనకు తీసుకుంటూ ఏప్రిల్ 30న ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. ఈ పార్టీకి సంక్షిప్త నామంగా 'ఏఖీూ' అని నిర్ణయించడంతో ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.తెలంగాణ రక్షణ సేన పేరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి భారీ ఎత్తున అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ పేరును కవిత పార్టీకి కేటాయించవద్దంటూ దాదాపు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. ఈ అభ్యంతరాలలో అత్యధిక భాగం బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య శ్రేణులు, వారి అనుచరుల నుంచే వెళ్లినట్లు తెలుస్తోంది. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని 'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరును 'భారత రాష్ట్ర సమితి' గా మార్చినప్పటికీ, ప్రజల్లో ఇప్పటికీ టీఆర్ఎస్ సెంటిమెంట్ బలంగా ఉంది. ఇప్పుడు అదే సంక్షిప్త నామంతో కవిత సరికొత్త పార్టీ పెడితే, భవిష్యత్తులో తమ రాజకీయ మనుగడకు, ఓటు బ్యాంకుకు భారీ గండిపడుతుందనే ఆందోళన భారాస నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఈ పేరును ఎలాగైనా అడ్డుకోవాలని వారు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.మరోవైపు, ఈ అభ్యంతరాలపై కవిత నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రతినిధులు దీటుగానే స్పందిస్తున్నారు. ఇప్పటికే ఈసీ లేవనెత్తిన పలు ప్రాథమిక అభ్యంతరాలకు తాము లిఖితపూర్వక వివరణ ఇచ్చామని వారు పేర్కొంటున్నారు. మిగిలిన అభ్యంతరాల వివరాలను కూడా తమకు అధికారికంగా పంపితే, వాటికి కూడా చట్టబద్ధమైన సమాధానాలు ఇస్తామని స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంతో ఈ విషయమై నిరంతరం ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతున్నాయని తెలుస్తోంది. సాంకేతికంగా, చట్టపరంగా తాము సరైన నిబంధనలే పాటించామని కవిత వర్గం చెబుతోంది. త్వరలోనే ఈసీ నుంచి తమకు సానుకూల స్పందన వస్తుందని, 'తెలంగాణ రక్షణ సేన' పేరు అధికారికంగా ఖరారవుతుందని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అభ్యంతరాల తీవ్రత, వాటికి పార్టీ ప్రతినిధులు ఇచ్చే వివరణలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది. కవితకు పాత సెంటిమెంట్ కలిసివచ్చి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా.. లేక బీఆర్ఎస్ వేసిన బ్రేకులతో ఈసీ కొత్త లింకులు పెడుతుందా అన్నది తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# పంచాయితీ నేతలకు నిబిన్ సర్జరీ..

హైదరాబాద్, జూలై 2, తెలంగాణ బీజేపీలో అంతర్గత పరిణామాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న అధిష్ఠానం.. తప్పులు చేస్తున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేతలపై కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో పర్యటించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆఫీస్ బేరర్ల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతాన్ని విస్మరించి, కేవలం ఆఫీసుల్లో ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్న నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.రాష్ట్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారు? ఎవరి వైఖరి ఎలా ఉంది? అనే విషయాలపై హైకమాండ్ వద్ద పూర్తి చిట్టా ఉందని నితిన్ నబీన్ నేరుగానే హెచ్చరించినట్లు సమాచారం. పదవులు వచ్చే వరకు ఒకలా.. వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్న కొందరు నేతల జాబితా ఇప్పటికే సిద్ధమైందని ఆయన సంకేతాలు ఇచ్చారు. బాధ్యతలు దక్కిన తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు చేయకుండా, ప్రజా సమస్యలను గుర్తించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజలు బీజేపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అధికారంలోకి వచ్చేందుకు అనుకూల అవకాశాలు ఉన్నాయని.. అలాంటి సువర్ణావకాశాన్ని కొందరు నేతల వైఖరి వల్ల పాడుచేసుకోలేమని ఆయన గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది.గడిచిన ఆరు నెలల కాలంలో ఏ నాయకుడు ఎంతవరకు ప్రజల్లో ఉన్నారు? పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ఏ మేరకు విజయవంతం చేశారు? అనే అంశాలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు స్వయంగా ఒక ప్రత్యేక నివేదికను కోరినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఆరు నెలల నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో నేతల పదవుల కొనసాగింపుపై కీలక నిర్ణయాలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. ఎవరెవరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు, ఎవరెవరు అంటీముట్టనట్లు ఉంటున్నారనే అంశంపై ఇప్పటికే అధిష్టానం ఒక స్పష్టతకు వచ్చింది. పనితీరు మార్చుకోని పక్షంలో, స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని, లేదంటే అధిష్టానమే కఠిన చర్యలు తీసుకుని రాష్ట్ర కమిటీలో భారీ మార్పులు చేర్పులు చేస్తుందని హెచ్చరించారు.పార్టీలో సొంత అజెండాలు నడుపుతూ, గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్న నేతలపై నితిన్ నబీన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడినట్లు సమాచారం. గ్రూపు రాజకీయాలను ఏమాత్రం సహించే ప్రసక్తే లేదని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విభేదాలు పక్కనబెట్టి ఉమ్మడిగా పనిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని గట్టి సంకేతాలు పంపారు. నియోజకవర్గాల్లో పట్టు పెంచుకోకుంటే కఠిన చర్యలు తప్పవని, బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే పదవులను వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించడం ఇప్పుడు టీబీజేపీలో తీవ్ర కలకలం రేపుతోంది.ఒకవైపు తెలంగాణలో నితిన్ నబీన్ పర్యటన సాధారణ శ్రేణుల్లో తీవ్ర జోష్ నింపినప్పటికీ, మరోవైపు ఆయన చేసిన హెచ్చరికలు పార్టీలోని కొందరు ముఖ్య నేతలకు, ఆఫీస్ బేరర్లకు ఇబ్బందికరంగా మారాయి. అధికారం చేజిక్కించుకునేందుకు అన్ని అవకాశాలు ఉన్నా, కొందరి తీరువల్ల పార్టీకి నష్టం జరుగుతోందని, అలాంటివాళ్లను దూరం పెట్టక తప్పదని హైకమాండ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి ఇప్పటికైనా ఈ హెచ్చరికలను గుణపాఠంగా తీసుకుని, నితిన్ నబీన్ దిశానిర్దేశాన్ని టీబీజేపీ నేతలు తూచ తప్పకుండా పాటిస్తారా? అంతర్గత విభేదాలను పక్కనబెట్టి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా కృషిచేస్తారా? లేదా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# రేవంత్ హిందూ అజెండా... టార్గెట్ కమలం...

హైదరాబాద్, జూలై 2, రాజకీయాల్లో శత్రువును దెబ్బతీయాలంటే వారి బలాన్నే బలహీనతగా మార్చాలనే సూత్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కాగా వంటబట్టించుకున్నారు. "ముల్లును ముల్లుతోనే తీయాలి" అనే సామెతను తూచా తప్పకుండా అమలు చేస్తూ, బీజేపీ మార్కు హిందుత్వ రాజకీయాలకు అదే తరహా ఆధ్యాత్మిక బాణంతో సమాధానం ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారు. కేవలం రెండు లోక్‌సభ సీట్ల నుంచి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకునే స్థాయికి ఎదిగిన బీజేపీకి 'హిందుత్వ' నినాదమే కీలక భూమిక పోషించింది. ఉత్తరాదిన మెజారిటీ రాష్ట్రాల్లో ఇదే ఫార్ములాతో అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ, ఇప్పుడు దక్షిణాదిపై.. ముఖ్యంగా తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హిందుత్వ అంశం బీజేపీకి ప్రధాన అజెండాగా మారకుండా ఉండేలా, కాంగ్రెస్ ప్రభుత్వం సనాతన ధర్మాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయడం లేదనే బలమైన సంకేతాలను ప్రజల్లోకి పంపుతూ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు.ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఏకంగా రూ. 360 కోట్ల భారీ వ్యయంతో అత్యంత అధునాతన గోశాలల నిర్మాణానికి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. కేవలం గోరక్షణ ప్రకటనలకే పరిమితం కాకుండా యాదాద్రి, వేములవాడ, మొయినాబాద్‌లలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ గోశాలల ప్రారంభోత్సవానికి ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని భావించడం రేవంత్ రెడ్డి పక్కా రాజకీయ చతురతకు నిదర్శనం. ప్రధాని మోదీ చేతుల మీదుగానే వీటిని ప్రారంభింపజేయడం ద్వారా రాష్ట్రంలో బీజేపీ చేసే రాజకీయ విమర్శల ముఖాన్ని శాశ్వతంగా మూసివేయవచ్చనేది సీఎం రేవంత్ మాస్టర్ ప్లాన్.గోసంరక్షణ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడటం లేదని నిరూపించేందుకు మూడు ప్రధాన కేంద్రాల్లో విస్తృతమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొయినాబాద్‌లోని యెనికేపల్లిలో 90 ఎకరాల విస్తీర్ణంలో రూ. 160 కోట్ల భారీ వ్యయంతో అధునాతన గోశాల నిర్మాణం కాబోతోంది. ఇది రాబోయే జనవరి నాటికి పూర్తిస్థాయి నిర్వహణలోకి రానుంది. అదేవిధంగా వేములవాడలో 63 ఎకరాలు, యాదాద్రిలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కొక్కటి రూ. 100 కోట్ల చొప్పున వ్యయం చేస్తూ ఆధునికంగా వీటిని నిర్మిస్తున్నారు. ఇవి వచ్చే మే, జూన్ నాటికి అందుబాటులోకి వస్తాయని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.గోసంరక్షణతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలకు కూడా రేవంత్ సర్కారు సమాంతరంగా ప్రాధాన్యతనిస్తోంది. ములుగులోని సమ్మక్క-సారలమ్మ గద్దెల పునరుద్ధరణ, బాసర, వేములవాడ సహా దాదాపు 20 ప్రధాన దేవాలయాల అభివృద్ధి పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. యాదాద్రిలో వేద పాఠశాల ఏర్పాటుతో పాటు, రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ చర్యల ద్వారా సనాతన ధర్మ పరిరక్షణలో తాము ఎవరికీ తీసిపోమని కాంగ్రెస్ ఆచరణలో నిరూపిస్తోంది.ఇటీవల బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడా గోవధ జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం, హైదరాబాద్‌కు గోవులు తరలకుండా అడ్డుకోగలగడం ఈ వ్యూహంలో భాగమేనని అధికారులు చెప్తున్నారు. దేశవ్యాప్తంగా ముస్లిం వర్గాల నుంచి కూడా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్న తరుణంలో, రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు సర్వత్రా సానుకూలతను సంపాదిస్తున్నాయి. మొత్తానికి 'గోమాతాస్త్రం' ద్వారా బీజేపీ హిందుత్వ రాజకీయాలకు రేవంత్ రెడ్డి వేసిన పక్కా వ్యూహాత్మక ఎత్తుగడ తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారితీసింది.

# మూడు ఎయిర్ పోర్టులకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, జూలై 2, తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్. రాష్ట్రంలో ప్రస్తుతం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. విమాన ప్రయాణం చేయాలంటే రాష్ట్ర నలుమూలల ప్రజలు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు రావాల్సి వస్తోంది. దీంతో ఇక్కడి వరకు రావాల్సిన అవసరం లేకుండా సమీప ప్రాంతంలోనే ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై దృష్టి పెట్టింది. మరో మూడు ఎయిర్‌పోర్టులను నిర్మించేందుకు ముందడుగు వేసింది. ఇప్పటికే వరంగల్ వద్ద మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు ఆమోదం లభించగా.. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెలలో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఇక ఆదిలాబాద్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దమైంది.ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఇక్కడ వాయుసేనకు సంబంధించి ఎయిర్‌స్ట్రిప్ ఉండగా.. దీని కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీనిని అనుకుని ఉన్న భూమితో పాటు మరికొంత భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నారు. కేంద్ర విమానయాన సంస్థ ఇప్పటికే దీని నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మిలిటరీతో పాటు పౌరులకు కూడా ఉపయోగపడేలా దీని నిర్మాణం చేపట్టనున్నారు. ఇక కొత్తగూడెంలో ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుండగా.. దీనికి అనుమతి రావాల్సి ఉంది. కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది. త్వరలోనే తుది అనుమతులు లభించనున్నాయని సమాచారం.తాజాగా హైదరాబాద్‌లో ఏరోమార్ట్ 2026 సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్త ఎయిర్‌పోర్టులపై కీలక ప్రకటన చేశారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టుకు వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.

అలాగే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం నుంచి అనుమతి వచ్చిందని, డీపీఆర్ కూడా రెడీ అయిందన్నారు. మిలిటరీ, పౌర అవసరాలకు ఉపయోగపడేలా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించనున్నట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు కేంద్రం నుంచి అనుమతి రావాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగానికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు అవసరమైన విడిభాగాలు తయారుచేసే 1500కిపైగా ఎంఎస్ఎంఈలు ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్నాయన్నారు. ప్రపంచంలో యుద్ధ విమానాలు, హెలికాప్టర్లకు మేడ్ ఇన్ తెలంగాణకు లేబుల్‌తో కూడిన విడిభాగాలు అమర్చబడుతున్నాయని తెలిపారు. తెలంగాణలో పారిశ్రామిక ప్రగతికి ఇదే ఒక నిదర్శనమని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# శంషాబాద్ ఎయిర్పోర్టు లో మహిళలు అరెస్టు




హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టులో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 20 మంది మహిళలు అరెస్ట్ చేసారు. వీరంతా ఒమన్ ఎయిర్వేస్లో నకిలీ వీసాలతో మస్కట్ వెళ్లేందుకు ప్రయత్నించారు. నకిలీ వీసాలను గుర్తించడంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు మహిళలను అదుపులోకి తీసుకున్నారు.తరువాత అందరిని శంషాబాద్ ఔట్పోస్టుకు అప్పగించారు. చెల్లని వీసాలిచ్చి ఏజెంట్ మోసం చేశాడని మహిళలు వాపోయారు.

# భాగ్యనగరంలో 20 వేల మంది అక్రమవలసదారులా

హైదరాబాద్, జూలై 2, కేంద్ర ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణలో అక్రమ వలసదారులపై నిఘా సంస్థలు జరిపిన విచారణలో విస్తుబోయే నిజాలు వెల్లడయ్యాయి. హైదరాబాద్ నగరంలోనే దాదాపు 21,563 మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు తేలింది. వీరిలో 9,500 మంది రోహింగ్యాలు, 4 వేల మంది బంగ్లాదేశీయులు, 1,400 మంది ఆఫ్రికన్ జాతీయులు ఉన్నారు. తక్కువ జీవన వ్యయం, ఎక్కువ ఉపాధి అవకాశాల వల్ల వీరంతా హైదరాబాద్ బాట పట్టారు. ఈ నేపథ్యంలో రోహింగ్యాల నివాసం జాతీయ భద్రతకు తీవ్ర ఆందోళనకరమని నకిలీ గుర్తింపు పత్రాలు రద్దు చేయాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలోకి చొరబడుతున్న అక్రమ వలసదారుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో.. తెలంగాణ నిఘా వర్గాలు క్షేత్రస్థాయిలో జరిపిన దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. పొరుగు దేశాల నుంచి అక్రమ మార్గాల్లో సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి ప్రవేశించిన విదేశీయుల సంఖ్య వేలల్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిఘా సంస్థలు, ఇమిగ్రేషన్ బ్యూరో, రాష్ట్ర పోలీస్ విభాగాలు సంయుక్తంగా సేకరించిన ప్రాథమిక లెక్కల ప్రకారం.. ఒక్క హైదరాబాద్ మహానగర పరిధిలోనే దాదాపు 20 వేల మందికి పైగా అక్రమ వలసదారులు నివసిస్తున్నట్లు తేలింది. వాస్తవంలో ఈ సంఖ్య రికార్డుల కంటే చాలా ఎక్కువగా ఉండవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.అధికారుల సేకరించిన నివేదికల ప్రకారం.. నగరంలో నివసిస్తున్న మయన్మార్ దేశానికి చెందిన రోహింగ్యాల సంఖ్య సుమారు 9,500 వరకు ఉంది. ఇక బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారు అధికారికంగా కేవలం 40 మంది మాత్రమే రికార్డుల్లో ఉండగా.. అనధికారికంగా చొరబడిన వారి సంఖ్య 4 వేలకు పైనే ఉందని తెలుస్తోంది. వీరితో పాటు వివిధ ఆఫ్రికా దేశాలకు చెందిన వలసదారులు 1400 మందికి పైగా ఉన్నారు. బతుకుదెరువు కోసం వచ్చిన వారిపై మానవతా దృక్పథం చూపినప్పటికీ, అక్రమ చొరబాట్లు చట్టరీత్యా నేరం కాబట్టి వీరిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల వలసదారులలో కొందరు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యాపారంలో మునిగితేలుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈగల్ అధికారులు జరిపిన నిఘా ఆపరేషన్లలో 2025లో 24 మంది ఆఫ్రికన్లను డ్రగ్స్ కేసులలో అరెస్టు చేశారు. పాత వారితో కలుపుకుని మొత్తం 42 మందిని ఇప్పటికే డిపోర్టేషన్ ద్వారా వారి దేశాలకు పంపించివేశారు.బంగ్లాదేశ్, మయన్మార్ వంటి సరిహద్దు దేశాల నుంచి వచ్చే చొరబాటుదారులు సాధారణంగా సరిహద్దు రాష్ట్రాల్లోనే ఆవాసం పొందుతారు. కానీ, దేశంలోని ఇతర మెట్రో నగరాలైన ఢిల్లీ, ముంబైలతో పోలిస్తే హైదరాబాద్‌లో జీవన వ్యయం చాలా తక్కువగా ఉండటం, పైగా ఇక్కడ ఉపాధి అవకాశాలు పుష్కలంగా దొరుకుతుండటంతో వారంతా భాగ్యనగరం బాట పడుతున్నారు. మరికొందరు విద్య, వైద్యం, వ్యాపార వీసాలపై అధికారికంగానే ఇక్కడికి వచ్చి వీసా గడువు ముగిసిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్తున్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో వీరి ఆచూకీ కనిపెట్టడం ఇమిగ్రేషన్ బ్యూరోకు కష్టంగా మారింది.హైదరాబాద్‌లో రోహింగ్యాలు, ఇతర దేశాల అక్రమ వలసలపై తెలంగాణ జనసేన పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వేలాదిగా రోహింగ్యాలు నివసించడం జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు. అక్రమ వలసలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, నకిలీ గుర్తింపు పత్రాల తయారీ వల్ల మన ప్రభుత్వ వ్యవస్థలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మోసపూరితంగా పొందిన ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలను తక్షణమే స్క్రీనింగ్ చేసి రద్దు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా.. దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన విషయంగా పరిగణించి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు.

# బాపట్లలో భారీగా అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.. వాహనం సీజ్! ?

కాకుమాను నుంచి తరలిస్తుండగా సివిల్ సప్లైస్ అధికారుల మెరుపు దాడి.. డ్రైవర్ పరార్. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం సీజ్అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్నీ బాపట్ల సివిల్ సప్లైస్ అధికారులు గురువారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు సి ఎస్ డీ టి ఫణి కుమార్ తెలిపారు.కాకుమాను వైపు నుండి మూలపాలెం మీదుగా బాపట్ల వైపు వస్తున్న రేషన్ బియ్యం కలిగిన అశోక లైలాండ్ మినీ లారీ ని రైలుపేట లోని జమేధర్ పేట వద్ద పట్టుకున్నట్లూ పేర్కొన్నారు.అధికారులను చూసి డ్రైవర్ పరార్ అయినట్లు చెప్పారు.వాహనం పాలపర్తి వెంకట రావు, ఇటీకం పాడు, రోడ్డు పొన్నూరు పేరుతో వాహనం రిజిస్ట్రేషన్ అయి ఉందన్నారు.స్తానిక రైస్ మిల్లుకు బియ్యాన్ని చేరవేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఐతే ఇక్కడి రైస్ మిల్లులో కొన్నాళ్లుగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతున్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న జిల్లా సివిల్ సప్లైస్ అధికారి జగన్మోహన్ రావు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ముమ్మర తనిఖీ లు నిర్వహిస్తున్నారు.ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న,నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి లోకేష్



తిరుపతి: తిరుపతి భూపాల్ హౌసింగ్ లోని టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కే.గౌతమి శ్వేత నివాసాన్ని గురువారం ఉదయం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. కాబోయే నూతన వధూవరులు ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కే.గౌతమి శ్వేతలను మంత్రి లోకేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సమక్షంలో వధూవరులు ఉంగరాలు మార్చుకున్నారు. గురువారం రాత్రి తిరుమలలోని శ్రీ శృంగేరీ శారద పీఠంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతల వివాహం

# కంట్రీ క్లబ్ లో ప్రత్యేక ఇండోటర్కియే కల్చరల్ అండ్ హాస్పిటాలిటీ ఈవెనింగ్

హైదరాబాద్ బేగంపేట కంట్రీ క్లబ్లో ప్రత్యేక ఇండో?టర్కియే కల్చరల్ అండ్ హాస్పిటాలిటీ ఈవెనింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రిపబ్లిక్ ఆఫ్ టర్కియే కాన్సుల్ జనరల్ శ్రీ ఓర్హాన్ యాల్మన్ ఒకాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజీవ్ రెడ్డి కాన్సుల్ జనరల్కు కంట్రీ క్లబ్ ప్రీమియం మెంబర్షిప్ థాయ్లాండ్ మాస్టర్ కార్డ్ ను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో భాగంగా టర్కియే సంపన్న సాంస్కృతిక వారసత్వం, నైపుణ్య కళలు, ఆధునిక ఫ్యాషన్కు ప్రతిబింబంగా టర్క్ మోడా పేరుతో ప్రత్యేక టర్కిష్ థీమ్ ఫ్యాషన్ షోను నిర్వహించారు. మూడు సీక్వెన్స్ లో కొనసాగిన ఫ్యాషన్ షో అందరిని మంత్రముగ్దులను చేసింది. భారత్?టర్కియే దేశాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పరస్పర అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కొనసాగింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కంట్రీ క్లబ్ వ్యవస్థాపకులు, చైర్మన్ రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ... పర్యాటకం, ఆతిథ్య రంగాల ద్వారా ప్రజలు, సంస్కృతులు, దేశాలను అనుసంధానించడం కంట్రీ క్లబ్ లక్ష్యమని చెప్పారు. సంస్థ అంతర్జాతీయ విస్తరణలో తదుపరి దశలో యూరప్కు వ్యూహాత్మక ప్రవేశ ద్వారంగా టర్కియేను పరిగణిస్తున్నట్లు వెల్లడించారు

# వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి నారా లోకేష్

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన మంత్రి లోకేష్ కు మహాద్వారం వద్ద టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో పాటు ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి లోకేష్ తిరుప్పావడ సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్లలో భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ సమీపంలో ఉన్న టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (గౌర ఏరోస్పేస్ టెక్నాలజీ యూనిట్)లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. యంత్రాలను ఆన్ చేసిన సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాద సమయంలో కంపెనీలో ఉద్యోగులు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

## పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ సేవలు ఎనలేనివి..
## నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.







చిలకలూరిపేట నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో పఠాన్ చిన్న సత్తార్ ఖాన్ ట్రస్ట్ ద్వారా బంగారు వ్యాపారి పఠాన్ యూసుఫ్ చేస్తున్న సేవలు అమూల్యం అని నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. 02-07-2026 గురువారం ఉదయం తొమ్మిది గంటలకు దాసరి సురేష్ అనే వికలాంగునికి మూడు చక్రాల సైకిల్ యూసుఫ్ ఆర్థిక సహాయంతో రావు సుబ్రహ్మణ్యం చేతులమీదగా అందించారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరికూటి నాగేశ్వరావు, పులుగుజ్జు మహేష్,జనసేన పార్టీ నాయకులు ముత్యాల బాబు ప్రముఖ న్యాయవాది సాపా ఆదినారాయణ,కాపుసంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్, గట్టా మెడికల్స్ ఆధిపతి గట్టా రమేష్,తన్నీరు సురేష్, గంటా పాపారావు,రావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు.

## బోథ్‌లో ఘనంగా రైతు భరోసా సంబరాలు
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు పక్షపాతి
## ఆడే గజేందర్
## 9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు భరోసా విడుదల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాల సందర్భంగా బోథ్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు, కందుల విత్తనాలు, సోయాబీన్ విత్తనాలు అందించడంతో పాటు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, స్ప్రేయర్లు, ఉద్యానవన పథకాల ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు అంతేకాకుండా రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా దాస్ మాజీ ఎంపీటీసీ చాట్ల ఉమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజు రెడ్డి,మాజీ డైరెక్టర్ అబ్రార్,ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహీమొద్దీన్, కుచ్లపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి,సీనియర్ నాయకులు మొహమ్మద్,హసీబ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్, అచ్యుతానంద రెడ్డి, బీరం రవి,గడ్డల నారాయణ,భీమా భూచన్న,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,జగన్,షేక్ షకీర్,మారుతి తదితరులు ఉన్నారు

## అరెస్టు చేసినవానికి వెంటనే విడుదల చేయాలి కేటీఆర్

హైదరాబాద్ బీఆర్ఎస్తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి మరోసారి పారిపోయారు. సందట్లో సడేమియా అన్నట్టు... మంత్రి జూపల్లి వస్తానని చెప్పి ఆయన కూడా తోక ముడిచారు. మేమంతా ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్కు వచ్చి కూర్చున్నామని కేటీఆర్ అన్నారు.మంత్రి జూపల్లి రాలేదని గన్ పార్క్ కు బయలుదేరిన హరీష్ రావు గారిని ఇతర నేతలను గేటు దాటక ముందే దుర్మార్గంగా అరెస్టు చేశారు. మీరు చేసిన అవినీతి మీద, అప్పుల మీద బీఆర్ఎస్తో చర్చ అంటే ఇంత భయం ఎందుకు ? చేతకాని వాళ్లు ఎందుకు సవాళ్లు చేయాలి? కాంగ్రెస్ మంత్రులు చర్చకు వస్తే రాష్ట్ర ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచుదామని అనుకున్నాం. సవాళ్లు స్వీకరించే సత్తా ముఖ్యమంత్రి, మంత్రులకు లేదని మరోసారి తేలిపోయింది. దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టండి. 30 నెలల మీ పాలనలో చేసిన దగా, మోసం, వైఫల్యాలతో పాటు అన్ని అంశాలపై చర్చిద్దాం. హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను వెంటనే విడుదల చేయండని అన్నారు.

## అయోధ్య పై నబీన్ మాట్లాడరేం: పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



హైదరాబాద్ అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా ఎందుకు పట్టించుకోవడం లేదు, అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు. బీజేపీ ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే, కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాగా,యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడి దగ్గర ప్రాంతాలు ఉండవని, టీడీటీ పాలకమండలిలో తెలంగాణ వ్యక్తులు లేరా అని ప్రశ్నించారు. మండలి నియామకంలో తనను సంప్రదించలేదంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తానని, ఈ అంశంపై తాను రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడానని, సీఎంతోనూ మాట్లాడతానన్నారు. అక్కడి అవసరాల దృష్ట్యా కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని, అన్నింట్లో అందర్నీ భాగస్వాములను చేయలేమని చెప్పారు.

## మీడియాకు అనుమతి నిరాకరణ..
## కంచన్బాగ్ పోలీసుల తీరుపై విమర్శలు

హైదరాబాద్ తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ మరియు ఖీూ ప్రవీణ్ కుమార్ను, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి కంచన్బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించిన నేపథ్యంలో, అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులకు పోలీసులు అనుమతి నిరాకరించారు. పోలీస్ స్టేషన్ ప్రధాన గేటుకు తాళం వేసి, మీడియా సిబ్బందిని లోపలికి అనుమతించకుండా అడ్డుకోవడం జరిగింది. అదే సమయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కూడా స్టేషన్లోకి వెళ్లనివ్వకపోవడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించేందుకు వచ్చిన మీడియాను అడ్డుకోవడం సరైంది కాదని పలువురు మీడియా ప్రతినిధులు అభిప్రాయపడగా, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల తీరు పట్ల కార్యకర్తలు ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేసారు.

## ఫోజులు కొట్టింది..లోకేషన్ మార్చింది ఎవరూ

హైదరాబాద్ తెలంగాణ భవన్కి వస్తానని ఫోజులు కొట్టమన్నది ఎవరు.. మళ్లీ గన్ పార్క్ అని లొకేషన్ మార్చామన్నది ఎవరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకంటే పోలీస్ వాళ్ల ఎస్కార్ట్ ఉంది.. కానీ మమ్మల్ని ఏమో బైటకి పోతే పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు . పోలీసులని ఎవరు పంపుతున్నారు.. ముఖ్యమంత్రా, లేదా మంత్రులా . చర్చలని మీరే పిలుస్తారు.. మళ్లీ పారిపోయేది మీరే . చాతకాని వెధవలు ఎవరో ప్రజలు చూస్తున్నారు . ఇప్పటికైనా గన్ పార్క్ దగ్గర ఉండు మేము వస్తాము.. మళ్లీ మీ పోలీస్ వాళ్ళని పిలిచి అరెస్ట్ చేయించొద్దు . నిద్ర పోయే వాడిని లేపొచ్చు.. నిద్రని నటించే వాడిని ఎక్కడ లేపగలమని అన్నారు.

## కార్మికుడి కష్టానికి సరైన న్యాయం చేయాలని సంకల్పించాం:
## కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్

తిరుపతి జిల్లా పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా వీబీ జీరామ్‌జీ పథకం ప్రారంభించామని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ తెలిపారు. తిరుపతి జిల్లా ముక్కావారిపల్లెలో వీబీ జీరామ్‌జీ పథకానికి శ్రీకారం చుట్టారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, డిప్యూటీ సీఎం పవన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వంద రోజుల నుంచి 125 రోజులకు పనిదినాలు పెంచామన్నారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పునరుద్ఘాటించారు. వీబీ జీరామ్‌జీ పథకం కింద ఏడున్నర లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వివరించారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం రెండు కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. చేసిన పనికి వేతనం ఆలస్యం కాకూడదనే మార్పులు చేశామన్నారు. కార్మికుడి కష్టానికి సరైన న్యాయం చేయాలని సంకల్పించామని నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతాయని శివరాజ్‌సింగ్ స్పష్టం చేశారు.

## ఓయూ లో ఎబివిపి నిరసన.. ఉద్రిక్తత

హైదరాబాద్ ఉస్మానియా పరిరక్షణ కు ఉద్యమిద్దాం అంటూ ఓయూ లో ఎబివిపి విద్యార్థులు నిరసన కు దిగారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసారు. పోలీసులు దిష్టిబొమ్మ దహనం అడ్డుకునే ప్రయత్నం చేసారు. ఈ నేపధ్యంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కి వెయ్యి కోట్ల నిధులను, పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలును వెంటనే విడుదల చేయాలి ఎబివిపి డిమాం చేసింది.

## దుండిగల్ లో స్థానికుల ధర్నా

మేడ్చల్ కుత్బుల్లాపూర్ మల్లంపేట్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దుండిగల్ మునిసిపల్ సర్కిల్ మల్లంపేట రహదారి పై స్థానికులు ధర్నా చేపట్టారు.. మల్లంపేట ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి బాచుపల్లి పోయే రహదారి పై ఫ్లెక్స్ లు, ప్లే కార్డు చేపట్టి పాదయాత్ర చేస్తూ మాకు న్యాయం కావాలి,ఓల్డ్ హైదరాబాదు రోడ్డు ను ఓపన్ చేసి మల్లంపేట గ్రామాన్ని కాపాడాలంటూ ప్లే కార్డ్ చేతబూని దర్నా చేసారు...

మాకు పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు ఉండాలని,,,ఒక వేళ కొత్త ప్లాన్ ప్రకారం రోడ్డు సవరణలు చేస్తే మేము నష్టపోతాము,,,నాకు న్యాయం కావాలి,,మాస్టర్ ప్లాన్ ప్రకారం మాకు 3 రోడ్డు ఉన్నాయి,,చుట్టుపక్కల ఉన్న అపార్ట్మెంట్ మరియు గేటెడ్ కమ్యూనిటీ వాళ్ళతో మాకు ట్రాఫిక్ ఇబ్బందులు చాలా ఉన్నాయి కావున పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు కావాలని ధర్నా చేశారు.యడం జరుగుతుంది

## వారెవ్వా మీ డ్రామాలు బిగ్ బాస్ షో ను తలపిస్తోంది
## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ గురువారం హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు,

బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ప్రతి వారం ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని వ్యాఖ్యానించారు.

అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా తెలంగాణ ప్రజలేమైనా ఎడ్డోళ్లనుకుంటున్నారా? మిమ్ముల్ని చూసిన నవ్వుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో డేట్, టైం,వేదిక ఫిక్స్ చేస్తాం. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి,అక్రమాలపైనా చర్చిద్దాం రండని అన్నారు.

ప్రజల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు సిద్దమా, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం రెడీ. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం రండి. మీరు ఇట్లనే డ్రామాలాడితే జనం ఛీ కొట్టడం ఖాయం. ఈ రాజకీయ బిగ్ బాస్ షోలో ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షిస్తున్నారని అయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## గూడూరులో 751 గ్రాముల గంజాయితో ముగ్గురు అరెస్ట్




గూడూరు, జూలై 1: గూడూరు పట్టణంలోని పులకుర్తి క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీ చింతలముని స్వామి ఆలయం సమీపంలో 751.20 గ్రాముల గంజాయితో ముగ్గురు వ్యక్తులను గూడూరు పోలీసులు అరెస్ట్ చేశారు.కోడుమూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. తబ్రేజ్ సమాచారం మేరకు, గూడూరు ఎస్ఐ బి. రాజ కుళ్లయప్ప ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్ (ఏపీ-39-బీఈ-7555)పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, గెజిటెడ్ అధికారి మరియు స్వతంత్ర పంచాయతీదారుల సమక్షంలో సోదా చేపట్టారు. వారి వద్ద ఉన్న మూడు కవర్లలో మొత్తం 751.20 గ్రాముల గంజాయి లభ్యమైంది.ఈ సందర్భంగా గంజాయితో పాటు ఒక వివో మొబైల్ ఫోన్, గంజాయి రవాణాకు ఉపయోగించిన హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిలో గూడూరుకు చెందిన భక్త కృష్ణమూర్తి (40), పొన్నకల్ గ్రామానికి చెందిన బోయ వెంకట్రాముడు (58), ప్రస్తుతం గూడూరులో నివాసం ఉంటున్న సి.బెలగల్ మండలం బురందొడ్డి గ్రామానికి చెందిన బెస్త ఉదయ్ కుమార్ (20) ఉన్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని గూడూరు పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

## పాఠశాలలను కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు

**ఖమ్మం/ఏన్కూర్ జులై 2 ప్రజాబలం:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పీ ఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2023 జూలై నుంచి అమలు కావలసిన నూతన పి ఆర్సీ పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల మరియు బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో






మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనటం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని, 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు . పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్లో ఉన్న ఆరు డిఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు. హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతి కల్పించాలన్నారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టి ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షురాలు వి. శ్రీదేవి,కోశాధికారి బి. నరసింహారావు టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, మండల నాయకులు బి.రవికుమార్, జి.శైలజ,ఏ.కృష్ణ బి. లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూరంకున్నత్ రంజిత్ కుమార్ ఎన్నిక



**ఏటూరునాగారం, డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూలై 02**ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కూరంకున్నత్ రంజిత్ కుమార్ ఎన్నిక కావడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

యువ నాయకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన రంజిత్ కుమార్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం టౌన్ అధ్యక్ష బాధ్యతలను అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా మరియు మండల నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

పార్టీని గ్రామస్థాయి నుంచి టౌన్ స్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

రంజిత్ కుమార్ నాయకత్వంలో ఏటూరునాగారం టౌన్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేసుకుంటూ విజయపథంలో నడిపిస్తారని నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

"కూరంకున్నత్ రంజిత్ కుమార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు... మీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నాము."

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోకపేట్ యాదవ విద్యార్థుల వసతి గృహ భవనంను ప్రారంభోత్సవం చేయుటానికి ముందుకు రావాలి.. బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్



కోకాపేటలో యాదవ విద్యార్థుల వసతి కోసం నిర్మించిన భవనాన్ని ప్రారంభించేందుకు తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ శేర్లింగంపల్లి లోని బీసీ కార్యాలయంలో బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోకపేట్ లో యాదవ విద్యార్థుల వసతి గృహం కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించి అప్పటి మంత్రి అయిదు కోట్లతో నిర్మాణాన్ని పూర్తి చేశారని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం మారిన తర్వాత భవనం ప్రారంభించడానికి ఏ ఒక్కరు చొరవ చూపడం లేదన్నారు. 2018 లో అప్పటి ప్రభుత్వం బీసీ కులాలతో పాటు మిగతా కుల సంఘాలకు అందరికీ ఉప్పల్ భగాయత్ కోకాపేటలో కుల సంఘాల భవనాల గురించి భూములు కేటాయించడం జరిగిందన్నారు. కమ్మ కులానికి 10 ఎకరాలు వెలమ కులానికి 5 ఎకరాలు మిగతా వెనుకబడిన ముదిరాజులకు ఐదు ఎకరాలు యాదవ కులానికి 5 ఎకరాలు ఈ విధంగా అన్ని కులాలకు భూములు కేటాయించడం జరిగింది. అయితే యాదవ విద్యార్థుల వసతిగృహం విషయంలో ప్రభుత్వం నాన్చుడు ధోరణి వ్యవహరిస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపి, యాదవ సంఘాల నాయకులు సంఘటితమై భవన ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కుల సంఘాల భవనాలు నిర్మాణం జరిగితే 33 జిల్లాల నుండి విద్యార్థులు ఉండటానికి వసతికి ఇంతగానో ఉపయోగపడుతుంది అన్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకని యాదవ్ పెద్దలు రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానించి ప్రస్తుతం ఉన్న భవనాన్ని ప్రారంభోత్సవం చేసుకొని హాస్టల్ గురించి ఇతరత్రా నిర్మాణాల గురించి నిధులు కోరాలని యాదవ్ పెద్దలకు బేరి రామచంద్ర యాదవ్ సూచించడం జరిగింది.

## మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన పట్లూర్ సర్పంచ్ పరశురాం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 2(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవసారి మళ్లీ బాధ్యతలు స్వీకరించిన తుమ్మల సురేష్ యాదవ్ కి ఘనంగా పూలమాలవేసి శాలువాతో సన్మానించిన పట్లూర్ సర్పంచ్ పరశురాం మర్పల్లి మండల అధ్యక్షులుగా వారు చేసిన సేవలు ప్రశంసనీయం వారు ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి నేనున్నానంటూ ప్రజల పక్షాన నిలబడి ప్రజాక్షేమం కోరే మంచి మనసున్న అన్న మన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ అని పట్లూర్ సర్పంచ్ పరశురామ్ తెలిపారు అదేవిధంగా మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తమల సురేష్ యాదవ్ మాట్లాడుతూమర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తుమ్మల సురేష్ యాదవ్ కు మళ్లీ బాధ్యతలు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తుమ్మల సురేష్ అయినా నాకు మరోసారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నాపై మరోసారి విశ్వాసం ఉంచి మండల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారికి, అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధారా సింగ్ జాదవ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మాటిస్తున్నాను. పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా. మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు నా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రమిస్తానని తెలియజేస్తున్నాను అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు సన్మాన కార్యక్రమంలో పట్లూరు గ్రామ సర్పంచ్ పరశురాం, ఉప సర్పంచ్ అఖిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సురేష్ ,మాజీ ఎంపిటిసి నవరి రాజు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాకేష్ , వైస్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్, వార్డు మెంబర్లు 4 వార్డు మెంబర్ యువ నాయకుడు నందు ప్రకాష్,గోవర్ధన్, ధరం సింగ్, నరసింహులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసినా జాడి రాంబాబు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 02.07.2026** గురువారం ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారికి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు, నా నియామకానికి అండగా నిలిచి, ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క కు నా నియామకం కోసం కృషి చేసినా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ గారికీ, నా అధ్యక్ష పదవికి సాకరించిన ప్రస్తుత కొనసాగుతున్న మండల అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా , అలాగే నా నియామకానికి కృషి చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులకు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులకు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకునా నాయకులకు , యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులకు నాయకులకు , కన్నాయిగూడేం మండల సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, సర్పంచులకు, ఉపసర్పంచులకు, సోషల్ మీడియా వారియర్స్ కు గ్రామ పార్టీ కార్యకర్తలకు, మహిళ నాయకురాళ్లకు నాపై ప్రేమాభిమానాలు చూపిన ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యునికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అలాగే మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, నిత్యం ప్రజల్లో ఉంటూ అధిష్టాన మాట ప్రకారం కట్టుబడి పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసి,ప్రజా సంక్షేమానికి, కన్నాయిగూడెం మండల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తనని తెలిపిన జాడి రాంబాబు

# సత్తుపల్లిలో ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ సందర్శించిన సండ్ర వెంకట వీరయ్య.




**సత్తుపల్లి ప్రతినిధి జూలై02ప్రజాబలం:**సత్తుపల్లి పట్టణంలో నూతనంగా ప్రారంభమైన "సాయి పూజిత ఎలెక్ట్రికల్ బైక్" షోరూమ్ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం సందర్శించారు. షోరూమ్ నిర్వాహకులు సాయి పూజిత శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపార అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా షోరూమ్లో అందుబాటులో ఉన్న ఎలక్ట్రికల్ బైక్లను పరిశీలించిన సండ్ర వెంకట వీరయ్య, పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరి అంకమరాజు, మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోశాధికారి వేదుళ్ల నాగుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కేంద్రంగా అంతర్రాష్ట్ర మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

## టీజీఎస్పీ కానిస్టేబుల్ సహా 12 మంది అరెస్ట్ రూ.17.60 లక్షల నగదు, వాహనాలు, డమ్మీ కరెన్సీ స్వాధీనం

**సత్తుపల్లి ప్రతినిధి జూలై 2 ప్రజాబలం:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓ అంతర్రాష్ట్ర మోసగాళ్ల ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని అత్యంత పక్కా ప్రణాళికతో కోట్ల రూపాయల మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన 12 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు ముందుగా ఫోన్ కాల్స్ ద్వారా బాధితులకు పరిచయమై, తమ వద్ద కోట్ల రూపాయల బ్లాక్ మనీ ఉందని నమ్మించేవారు. ఆ నల్లధనాన్ని వైట్ మనీగా మార్చి ఇస్తే పెట్టిన పెట్టుబడికి నాలుగు రెట్లు అదనంగా డబ్బులు చెల్లిస్తామని ఆశ చూపేవారు. వారి మాటలు నమ్మిన బాధితులను నిర్ణీత ప్రదేశాలకు రప్పించి, డమ్మీ కరెన్సీ నోట్లతో నింపిన బ్యాగులను చూపించేవారు.

బాధితులు తెచ్చిన అసలు నగదును తీసుకునే



సమయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం నకిలీ పోలీసుల వేషధారణలో ఉన్న మరికొందరు సభ్యులు అక్కడికి చేరుకుని, దొంగనోట్ల వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల నుంచి అసలు నగదును దోచుకుని పరారయ్యేవారని విచారణలో వెల్లడైంది.

ఈ ముఠాలో టీజీఎస్పీ15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముల్లగిరి వర్ధన్ కూడా సభ్యుడిగా ఉండటం సంచలనం సృష్టించింది.

నిందితుల వద్ద నుంచి రూ.17 లక్షల 60 వేల నగదు, 2 ఇన్నోవా కార్లు, ఒక ఎర్టిగా కారు, ఒక స్కూటీ, 16 సెల్ ఫోన్లు, పోలీస్ యూనిఫాంలు, హ్యాండ్‌కఫ్‌లు, పోలీస్ రైన్‌కోట్లు, డమ్మీ రూ.500 నోట్లకు సంబంధించిన 80 కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కల్లూరు ఏసీపీ పర్యవేక్షణలో ముగ్గురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఈ కేసును ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# సత్తుపల్లి వేశ్యకాంతుల చెరువు పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే శ్రీకారం. 2.50 కోట్లతో పనుల ప్రారంభం



**సత్తుపల్లి ప్రతినిధి జూలై 2 ప్రజాబలం:** సత్తుపల్లి పట్టణంలోని వేశ్యకాంతుల చెరువు పునరుద్ధరణ పనులకు గురువారం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రైతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టారు.

సుమారు రూ.2.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనుల్లో చెరువు వద్ద స్టోన్ పిచ్చింగ్, చెరువు ఇరువైపులా స్టీల్ రైలింగ్ ఏర్పాటు, జంగిల్ క్లియరింగ్, కట్టపై నడక మార్గం మరమ్మత్తులు, అలాగే బతకమ్మ ఘాట్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. చెరువును సౌందర్యవంతంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు తోట సుజాల రాణి, హకీమ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ ఏఈ, ఇరిగేషన్ జేఈ, సీనియర్ నాయకులు బొంతు వేణు, విరివాడ భూషణం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# హోతీ(కె) డబుల్ బెడ్‌రూం కాలనీలో సీపీఎం ఆందోళన చైర్మన్ హామీతో విరమణ



**జహీరాబాద్, జూన్ 2 ప్రజాబలం ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని హోతీ(కె) డబుల్ బెడ్‌రూం కాలనీలో తాగునీరు, వీధిదీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కాలనీవాసులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ముట్టడి నిర్వహించారు. మూడు గంటలపాటు బైఠాయించి నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. బోరు పనిచేయక తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీధిదీపాలు లేక రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఆందోళన జరుగుతున్న ప్రాంతానికి మున్సిపల్ చైర్మన్ యూనుస్ చేరుకుని సమస్యల పరిష్కారంపై హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రంలోగా బోరు మోటార్‌ను మరమ్మతు చేసి నీటి సమస్యను, ఎల్లుండిలోగా వీధిదీపాల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. దీంతో సీపీఎం నాయకులు ఆందోళనను విరమించారు.

# గ్రామీణ విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై అవగాహన కల్పించడమే లక్ష్యం: ఏఐ కోచ్ దివ్య మిట్ట



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూలై 02** శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాల 24 వసంతాలు పూర్తిచేసుకుని 25 వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ ఆహ్వానం మేరకు

ఏఐ కోచ్ దివ్య మిట్ట విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ప్రశ్నల రూపకల్పన పద్ధతులు అంశంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు

.ఈ శిక్షణలో చాట్‌జీపీటీ వంటి ఆధునిక కృత్రిమ మేధస్సు సాధనాలను బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా ఉపయోగించి పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడం, క్లిష్టమైన అంశాలను కథల రూపంలో నేర్చుకోవడం, దృశ్య రూపకల్పన ద్వారా భావాలను సులభంగా గ్రహించడం, వ్యక్తిగత నోట్స్ తయారు చేసుకోవడం, స్వయంగా ప్రశ్నోత్తరాలు సిద్ధం చేసుకోవడం, ఇంటి పనులను సులభంగా పూర్తి చేయడం, స్వీయ అభ్యాస నైపుణ్యాలను పెంపొందించుకోవడం వంటి అంశాలను దివ్య మిట్ట ప్రాయోగిక ప్రదర్శనలతో విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా ఏఐ కోచ్ దివ్య మిట్ట మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు అనేది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థికి చేరాలని అన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ప్రతి ఒక్కరికీ కృత్రిమ మేధస్సు నేర్పాలి అనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, డిగ్రీ విద్యార్థులు, యువత మరియు సాధారణ ప్రజలకు కూడా కృత్రిమ మేధస్సుపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం తన ప్రధాన లక్ష్యమని చెప్పారు.కృత్రిమ మేధస్సును కేవలం సాంకేతిక పరిజ్ఞానంగా కాకుండా ప్రతి విద్యార్థి సులభంగా నేర్చుకునే అభ్యాస సహాయకుడిగా ఉపయోగించుకోవాలని సూచించారు.

సరైన విధంగా ఈ సాధనాలను వినియోగిస్తే క్లిష్టమైన పాఠాలు కూడా సులభంగా అర్థమవుతాయని, భవిష్యత్తులో విద్య, ఉపాధి, పరిశోధన మరియు ఆవిష్కరణల రంగాల్లో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు విశేష ఆసక్తి కనబరిచి, కృత్రిమ మేధస్సు సహాయంతో చదువును మరింత సులభంగా, ఆసక్తికరంగా మార్చుకునే పద్ధతులను నేర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన ఎస్‌వీవీ హైస్కూల్ చైర్మన్ మరియు కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ కి దివ్య మిట్ట కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బొడ్రాయి 14 వార్షికోత్సవ పూజలు ప్రత్యేకంగా అభిషేకాలు



**ఏటూరునాగారం: డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 02 07** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో బొడ్రాయి 14 వ వార్షికోత్సవ పూజలను వేదపడింతులు యల్లాప్రగడ రాధాకృష్ణశర్మ ఘనంగా నిర్వహించారు.

గురువారం మండల కేంద్రంలో బొడ్రాయి అమ్మవారికి పాలు, నీళ్లతో అభిషేకాలను భక్తులు పెద్ద ఎత్తు తరలివచ్చి నిర్వహించారు. 2012లో ఏటూరునాగారంలో బొడ్రాయి అమ్మవారిని ప్రతిష్టించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది వార్షికోత్సవ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని బొడ్రాయి కమిటీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ తెలిపారు. అమ్మవారికి దూప దీప నైవేద్యాలు, కొబ్బరికాయలు కొట్టి బోనాలను సమర్పించారు. బెల్లం షాకతో అమ్మవారికి ఆరగింపు చేశారు. అనంతరం గ్రామంలోని మహిళలు వారి ఇళ్ల నుంచి తెచ్చిన నీటిని బొడ్రాయికి అభిషేకం చేసి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని వేడుకున్నారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, బచ్చు సతీష్, వేణుగోపాల్ లాహోటి, నూతి రమేష్, విజయ్, కూనూరు అశోక్, ఆనందం పాల్గొన్నారు.

# దొరల మెప్పుకోసం పాకులాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



దొరల మెప్పుకోసం పాకులాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మన మాదిగ మంత్రిపైనేనా ఆరోపణల ఇదేనా కాన్సిరాం అంబేద్కర్ నుండి నేర్చుకున్నది బీఎస్పీ నుండి బయటకు వచ్చిన తర్వాత ప్రజలు నిన్ను మర్చిపోయారు ఉనికి కోసం మీ ఆరాటం మీరు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు మిమ్ములను నమ్మరు ఇక్కడ బహిరంగ చర్చ అక్కడ బహిరంగ చేర్చా ప్రెస్ మీట్ అని చెప్పి ప్రజలను ఇబ్బంది పెడుతున్న మీరు మారాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చికెన్ మటన్ కూరగాయలు పండ్లు స్లీపింగ్ మంచి రేట్లు ఇచ్చి ఆదుకున్నారు డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు మంచి సౌలతలు కల్పిస్తున్న ప్రభుత్వం మీ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని ఆరోపణలు చేస్తున్నారు

బలహీన వర్గాల మంత్రుల పైన ఆరోపణలు చేయడం కాదు మొదటిసారి ఆర్థిక శాఖ మంత్రి ఉన్న తల్లి హరీష్ రావు గారిని ఆరు నెలలు మంత్రివర్గంలోకి తీసుకోలేదు కాలేశ్వరం లో జరిగిన అవినీతి బహిరంగ చర్చకు సిద్ధమా నాసిక రకం మెటీరియల్ వాడడం వల్లనే మూడు పిల్లర్లు పొంగడం జరిగింది తెలంగాణ రాకముందు మీ ఆస్తిపాస్తులు ఎంత ఇప్పుడు మీకు నాస్తిపాస్తులు ఎంత అనే వాటి పైన శ్వేతపత్రం విడుదల చేయాలి అని పెద్దపల్లి కాంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి కొంకటి లింగమూర్తిmadiga

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తాయి.. మహేష్ కుమార్ గౌడ్.

### దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావం మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయి..

**కూకట్పల్లి (ప్రజాబలం ) జూలై :** బోరబండలో శివాజి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినాపురం లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన దేవాలయ యంత్ర విగ్రహ సింహ వాహన శిఖర ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరై స్థానిక నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. దర్శనానంతరం ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, వేద పండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ని డా. సత్యం శ్రీరంగంను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సత్సంకల్పాలు కలిగిస్తాయని, ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. హైదరాబాద్ లో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ బోనాల ఉత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించి, వారి సేవా భావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, కనకయ్య, లక్ష్మీనారాయణ, సుంకన్న, మస్తాన్ రెడ్డి, భారతమ్మ, కలికోట శంకర్, రాజేష్ గౌడ్, పల్లపు వేణు, చోట మొయిజ్, అహ్మద్ వాజీద్ పాషా, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమర్థవంతంగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**పెద్దపల్లి/గోదావరిఖని, జూలై 2, ప్రజాబలం ప్రతినిధి :** ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమర్థవంతంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం ఎన్టిపిసి లోని కాకతీయ కళా తోరణంలో సర్ ప్రక్రియ పురోగతిపై బూత్ లెవల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ,సమర్ధ వంతుడైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగిఉండాలని అన్నారు. ఓటరు జాబితా ప్రక్షాళనలో నిర్లక్ష్యం కారణంగా దురదృష్టవశాత్తూ అర్హత ఉన్న వ్యక్తి ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో సుమారు 80 వేల ఓట్లు జాబితా నుండి గల్లంతయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించడానికి బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలు ఇచ్చి పూరించడంలో అవగాహన కల్పించి , వివరాలు అప్ లోడ్ చేసి అర్హత ఉన్న వారి ఓటును జాబితా నుండి గల్లంతు కాకుండా కాపాడాలని అన్నారు. సర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు ఆయా పార్టీల బిఎల్ఎ లు, స్వచ్ఛంద సేవకులు, ప్రతి ఒక్కరు బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కోరారు. సర్ ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వడానికై ప్రక్రియలో పాలు పంచుకుంటున్న అంగన్ వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్న బిఎల్ఓ లకు వారి రోజు వారీ విధుల్లో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. దాదాపు యాభయ్, అరవై ఏళ్ల క్రితం వలస వచ్చి పికె రామయ్య కాలనీ, ఒరియా కాలనీలలో స్థిరపడిన వారికి కుల ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎం ఆర్ ఓ రవీందర్, కార్పొరేటర్లు , నాయకులు పాల్గొన్నారు.





## మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో చేపల చెరువుల పునరుద్ధరణకు చర్యలు : కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, జూలై 2, ప్రజాబలం ప్రతినిధి :** వృథాగా ఉన్న చేపల చెరువులను పునరుద్ధరించి చేపల పెంపకానికి వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష అన్నారు. గురువారం మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును సందర్శించి, ఓబీ డంప్ ప్రాంతాల్లో ఉన్న నీటి వనరులు మరియు చేపల చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేపల చెరువులు ఏర్పాటు చేయడం వలన స్థానిక నిరుద్యోగ మత్స్యకారులు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వం చేపట్టిన మత్స్య అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా సింగరేణి ఓబీ డంప్ ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటి వనరులు మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చేపల చెరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నీటి వనరుల్లో చేప పిల్లలను వదిలి చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అలాగే చేపల పెంపకం మరియు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో లేదా అర్హత కలిగిన మత్స్యకార సహకార సంఘాలకు టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. దీని ద్వారా స్థానిక మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నీటి వనరుల సమర్థ వినియోగం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో గతంలో నిర్మించిన చేపల చెరువులను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు తగిన ప్రతిపాదనలు కార్పోరేట్ కార్యాలయం అనుమతుల కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా జిఎం లలిత్ కుమార్, మత్స్యశాఖ జిల్లా అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, ఏజెంట్ లక్కిడి రమేష్, డిజియం ఎస్టేట్ కుమారస్వామి, ఏరియా సర్వే ఆఫీసర్ లక్ష్మీరాజం, డీజీఎం (ఫారెస్ట్) కర్ణ, మేనేజర్ మల్లికార్జున్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన :: ఎన్నికల నమోదు అధికారి,ఆర్డీవో కృష్ణవేణి

**ఏటూరునాగారం ప్రజాబలం ప్రతినిధి జులై 02 07 2026 ములుగు జిల్లా**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026 అమలు తీరును పరిశీలించేందుకు ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల నమోదు అధికారి కృష్ణవేణి గురువారం గోవిందరావుపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.




ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడిన ఆమె, ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని, ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు.



ఫారాల నింపే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, సమాచారం లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బీఎల్ఓలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు



## బిజినపల్లి దివ్యాంగుల పరిరక్షణ నూతన కమిటీ ఎంపిక.... జిల్లా అధ్యక్షులు నారందాస్ శ్రీశైలం....

బిజినపల్లి మండలం లో గురువారం నాడు జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బిజినపల్లి దివ్యాంగుల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు నారం దాస్ శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి మొల్గర పరశురాములు తెలిపారు. బిజినాపల్లి మండల దివ్యాంగుల పరిరక్షణ కమిటీ అధ్యక్షునిగా ఎద్దుల వెంకటస్వామి ప్రధాన కార్యదర్శిగా బింగి నరేష్, మండల కార్యదర్శిగా కటికే కృష్ణాజి, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, గుడ్ల నర్వ శ్రీశైలం, కోశాధికారిగా పూర్ణ శంకర్ రామ్మోహన్ కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు వీరస్వామి,రామ్ రెడ్డి, శేఖర్,వెంకటస్వామి, శేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా అంజిరెడ్డి, బోయాపురం మల్లేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం నూతన కమిటీ వారిని శాలలతో ఘనంగా సన్మానించారు.దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి,ఆశయ సాధనకు మండల కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.



## హాజీపూర్ తండాలో నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయం పెంచాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండా గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సందర్శించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని, కంపోస్ట్ షెడ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడి, నర్సరీ నిర్వహణ, కంపోస్ట్ తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి, మొక్కల పెంపకం, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,గ్రామ పంచాయతీ నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను ఉత్పత్తి చేసి, హరితహారాన్ని విజయవంతం చేయాలి. కంపోస్ట్ షెడ్లను సద్వినియోగం చేసుకుని సేంద్రీయ ఎరువుల తయారీని పెంచాలి. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును రైతులు విస్తృతంగా చేపట్టాలి. వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, సబ్సిడీలపై పూర్తి అవగాహన కల్పించాలి. గ్రామ స్థాయిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీవో, వ్యవసాయ అధికారి, సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో డిప్యూటీ తాసిల్దార్

ఏలూరు లంచం తీసుకుంటూ మరో అవినీతి అధికారి ఏసీబీకి దొరికిపోయాడు. రూ20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి డిప్యూటీ తాసిల్దార్ చిక్కాడు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేసారు. × ఓ రైతు వద్ద నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు టిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు పట్టుపడ్డాడు. టెక్కినవారి గూడెంకు చెందిన రైతును 50,000 డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేసాడు. దాంతో రైతు పోతన సుకుమార్ం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రూ20.వేలు రూపాయలు లంచం తీసుకుంటుండగా డిప్యూటీ తహసిల్దార్ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# మహిళకు లేదు రక్షణ

## మానవత్వం మంట కలిసి పోతుంది
## మహిళలపై పెరుగుతున్న దారుణాలు
## కఠిన చట్టాలు తెస్తున్న మారని కామాంధుల తీరు
## ఫోన్లు, సినిమాలు, మరో కారణమా





**చంద్రుగొండ జూలై 2 ప్రజాబలం ప్రతినిధి** ఒకప్పుడు పనిచేసే ప్రదేశంలో, ప్రయాణించే సమయంలో, అర్ధరాత్రి సమయాలలో, అమానుష ప్రదేశాలలో ఎక్కడో మహిళల మీద లైంగిక వేధింపులు, ఆకతాయిలు అసభ్యరంగా ప్రవర్తించటం విన్నాం, చూశాం కానీ నేడు తల్లి ఒడి లాంటి సరస్వతి నిలయాల్లో ఆడబిడ్డలకు రక్షణ లేదు. ప్రాథమిక పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థినులు అనునిత్యం ఏదో ఒక - విద్యాలయంలో ఆకతాయి వేధింపులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఆడపిల్లలు బతుకులు దినదిన గండంగా మారాయి. ముక్కుపచ్చలారని పసి కందు నుండి మూడు కాళ్ల ముసలవ్వ వరకు కామాంధుల కామానికి బలైపోతున్నారు. మహిళలకు " రక్షణ లేకుండా పోతోంది. ముక్కుపచ్చలారని చిన్నారులకు సైతం భద్రత కరువైంది. మహిళలు చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను చూస్తుంటే ఈ ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. కట్టుదిట్ట మైన చట్టాలు, వాటిని అమలు చేసే పోలీసులు ప్రత్యేకంగా ఉమెన్ ప్రొటెక్షన్వింగ్ ఉన్నా - కామాంధులు రెచ్చిపోతున్నారు. అవకాశం దొరికితేచాలు అభం శుభం తెలియని చిన్నారులు మొదలుకుని అమ్మ వయసులో ఉన్న వారిపైనా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పోలీసు లెక్కల ప్రకారాం నగరంలో రోజుకు సగటున 2, 3 అత్యాచార ఆ కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే ఈ దారుణాలకు పాల్పడుతున్న వారిలో అధికశాతం మంది నిందితులు - బాధితులకు బాగా తెలిసినవారు, బంధువులు కావటమే. కొన్ని నేరాల్లో మైనర్ బాలురు కూడా నిందితులుగా ఉండటం. మరికొన్ని ఉదంతాల్లో జన్మనిచ్చిన వారే ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. మొబైల్, సినిమాల ప్రభావంతో ఎక్కువ నేరాలు

ప్రతి యేడాది పెరిగిపోతున్న అఘాయిత్యాలకు ప్రధాన కారణం మొబైల్ ఫోన్లు, సినిమాల్లో పెరిగిపోతున్న విచ్చలవిడి తనమే అని పోలీసు అధికారులు విశ్లేషిస్తున్నారు. దీనికితోడు మద్యం, గంజాయి కూడా ఈ నేరాలు పెరగటానికి కారణమవుతున్నాయన్నారు. ప్రస్తుతం ఐదేళ్లు పిల్లల చేతుల్లో కూడా మొబైల్ కనిపించటం సర్వసాధారణమై పోయింది. పదో తరగతి ఆపై క్లాసుల్లో చదువుకుంటున్న మైనర్లు స్కూళ్లు, కాలేజీలకు సెల్ఫోన్లు తీసుకెళు తున్నారు. లంచ్ టైంలో, స్కూల్ పూర్తయిన తరువాత నలుగురైదుగురు ఒకచోట చేరి మొబైల్ ఫోన్లలో ఇంటర్నెట్లో అశ్లీల వీడియోలు చూస్తున్నారు. ఇళ్లకు చేరుకున్న తరువాత కూడా ఇదే పని చేస్తున్నారు. మంచో,చెడో తెలియని వయసులో ఇలా అశ్లీల వీడియోలు చూడటానికి అలవాటు పడి వికృత పోకడలకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే మైనర్లు అత్యాచారాల వంటి నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ పరిస్థితికి తల్లిదండ్రులే ప్రధాన కారణమని చెప్పారు. మారం

చేస్తున్నారనో, స్టేటస్ కోసమో పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇప్పిస్తున్న తల్లిదండ్రులు ఆ తరువాత వాటిని ఎలా ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోవటంలేదన్నారు. స్కూల్లు, కాలేజీల్లో అధ్యాపకులు సైతం పిల్లలు మొబైల్ ఫోన్లు వెంట తెచ్చుకుంటు న్నారా అన్న దాని గురించి పట్టించుకోవటం లేదని చెప్పారు. దాంతో అశ్లీల వీడియోలు చూస్తూ కొందరు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

తెలిసిన వారి వల్లే ఎక్కువ నేరాలు

అఘాయిత్యాలు పెరిగి పోతుండటానికి ప్రధాన కారణం గంజాయి,మద్యం అని చెబుతున్నారు. దీనికి నిదర్శనంగా ఈ మధ్య కాలంలో నగరంలో జరిగిన ఉదంతాన్ని పేర్కొనవచ్చు. ట్యూషన్ మాస్టర్లు, స్కూల్ టీచర్లు, బంధువులు, ఇరుగుపొరుగువారు, స్నేహితులు, అవకాశం దొరికితే చాలు పశు వుల్లా మారుతున్నారు. మహిళలు, మైనర్ బాలికల జీవితాల్లో విషాదం నింపుతున్నారు. ఇక, పెళ్లి చేసుకుంటామని నమ్మించి లైంగిక దాడులకు పాల్పడు తున్నవారి ఉదంతాలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. అత్యాచార కేసుల్లో 98 శాతం నిందితులు బాధితురాళ్లకు తెలిసిన వారే ఉంటున్నారని పలు నివేదిక లు వెల్లడిస్తున్నాయి. భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో మహిళల్లో సత్తా చూపుతున్న ఈ తరుణంలో, మాకు రక్షణ కల్పించండి అని ఆడపిల్లలు గోడువెళ్లబోస్తున్నారు. విద్య, వైద్య, న్యాయ, రక్షణ, పరిశ్రమలు అన్ని రంగాల్లో ఉన్న మహిళలకు రక్షణ లేకపోతే ఇక సాధారణ జీవితం గడిపే సామాన్య మహిళల పరిస్థితి ఏమిటని, ఇప్పటికైె నా ప్రభుత్వాలు ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఆగేలా కఠిన చర్యలు తెస్తే బాగుంటుందని మహిళలు కోరుతున్నారు.

## సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి దరఖాస్తుల గడువు జూలై 15 వరకు పొడిగింపు

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 02 2026**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమలు చేస్తున్న సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద దరఖాస్తుల గడువును జూలై 15, 2026 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి బి. రామ్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు వంటి అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందజేయబడుతుందని తెలిపారు.

అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, సింగపూర్ దేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరేట్ కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. 2026 జనవరి 1 నుండి జూన్ 30 మధ్యకాలంలో ప్రవేశం పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం రెండు విడతల్లో అందించబడుతుందని, అదనంగా విమాన ప్రయాణ ఖర్చుల కోసం రూ.60 వేల వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు.

అర్హులైన విద్యార్థులు telan-ganaepass.cgg.gov.in ద్వారా జూలై 15, 2026 సాయంత్రం 5 గంటలలోపు ఆన్లైన్లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తు ప్రతితో పాటు సంబంధిత ధృవపత్రాలను జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి కార్యాలయం, గది నెం. 6, సంక్షేమ భవన్, ములుగులో జూలై 31, 2026 లోగా సమర్పించాలన్నారు.మరిన్ని వివరాలకు 9989661146 నంబర్లో సంప్రదించాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## మంత్రి సీతక్క ని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేసిన మధ్యాహ్న భోజనం వంట కార్మికులు,



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జులై 02** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గురువారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క గారిని కలిసి వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగినది అందుకు మంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది 2023 2024 సంవత్సరానికి సంబంధించిన తొమ్మిది నెలల అల్పాహారం పెండింగ్ బిల్లులను,,మరియు రూపాయలు 10,000 వేతనాల విషయము, మరియు కోడిగుడ్లు, నిత్యవసర వస్తువులు ప్రభుత్వం సరఫరా చేసే విధంగా,,కార్మికులను కూడా కారణాలు లేకుండా తొలగించకుండా ఉండే విషయంలో కూడా,, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి నా వంతుగా కృషి చేస్తాను అని తెలియజేసినారు, అందుకు అక్కడికి హాజరైన వంట కార్మికులు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ ,,ప్రస్తుతం మార్కెట్లో కోడి గుడ్డు ధరలు రు,,7 నుండి రు,,8 వరకు లభిస్తున్న దృశ్య ప్రభుత్వం ఆరు మాత్రమే చెల్లిస్తా ఉంది కనుక రెండు రూపాయల నష్టం తోని మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యం కాదు అని, అలాగే అతి తక్కువ మెనూ చార్జీలు ఇస్తూ రెండు కూరలు వండాలే నాణ్యమైన భోజనాలు అందించాలి అంటే కూడా సాధ్యం కాదు అని అన్నారు సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోని శాసనసభ్యులను కలిసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది . అందులో భాగంగా ఈరోజు మంత్రి గారిని సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సీరియస్ గా ప్రయత్నించాలని పరిష్కరించని పక్షంలో ఆగస్టు 15వ తారీకు తర్వాత ఆంధోళనా కార్యక్రమాలు ఉధ్రుతం చేయవలసిన అవసరం ఉంటుంది అందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భారతి,,జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల కార్మికులు మద్దిబోయిన భారతి, తులసి, సఫియా, అంకం పద్మ,సారమ్మ,,శ్రీనివాస్,, కమలక్క, లక్ష్మి,భాగ్య, స్వరూప, నీలమ్మ,సుమతి,సమ్మక్క,లింగమ్మ, మల్లమ్మ,,తదితరులు పాల్గొన్నారు

## ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దేవులపల్లి విజయకుమార్ ఎన్నిక



**ఏటూరునాగారం, డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూలై 2**ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవులపల్లి విజయకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

బీసీ సామాజిక వర్గానికి చెందిన దేవులపల్లి విజయకుమార్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు.

స్థానిక సర్పంచ్గా ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవా దృక్పథం, నిజాయితీ, పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.

ఈ సందర్భంగా దేవులపల్లి విజయకుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా నాయకత్వానికి, మండల నాయకులకు, కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

"పార్టీ బలోపేతమే నా లక్ష్యం. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతాను. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

దేవులపల్లి విజయకుమార్ ఎన్నికతో మండల కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొన్నదని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## తెలంగాణ భవన్కు జూపల్లి రాకపోవడంపై బీఆర్ఎస్ విమర్శ



**జహీరాబాద్, జూలై 2 ప్రజాబలం ప్రతినిధి:** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సవాల్ విసిరిన కాంగ్రెస్ నేతలు చివరికి వెనక్కి తగ్గారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం విమర్శించారు. తెలంగాణ భవన్కు వస్తామని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రాకపోవడం, గన్పార్క్కు చర్చకు వెళ్తున్న మాజీ మంత్రి హరీశ్రావును పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. చర్చకు బదులుగా అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉంటే వాస్తవాలతో చర్చకు రావాలని ఆయన సవాల్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్, ఈశ్వరప్ప, ఎస్. గోపాల్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com